KR TV

# మన క్రాంతి

ఇది వాస్తవ పత్రిక...




Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి : 01 | సంచిక :111 | శుక్రవారం 21 మార్చి 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు : 8 | వెల: 3 రూ/-




# నిరుద్యోగులను

## నిర్లక్ష్యం చేయడం వల్లే బిఆర్ఎస్ ఓటమి


2 లో

- ప్రజాపాలనలో కొలువుల పండుగ కార్యక్రమం
- బిల్డ్ నౌ పోర్టల్ ప్రారంభించిన సీఎం రేవంత్
- పాలనపై పట్టులేదన్న విమర్శలకు కౌంటర్

సోషల్ మీడియాలో ఎవడో ఏదో పెడితే మౌనంగా ఉండొద్దని, సామాజిక మాధ్యమం అంటే పెట్టుబడిదారులదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో గురువారం నిర్వహించిన 'ప్రజాపాలనలో కొలువుల పండగ' కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి.. 'బిల్డ్ నౌ పోర్టల్'ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పురపాలక శాఖల్లో కారుణ్య నియామకాలకు సంబంధించి 922 మందికి ఆయన నియామక పత్రాలు అందజేశారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ.. కారుణ్య నియామకాలు క్రమం తప్పకుండా చేపట్టాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. 'కారుణ్య నియామకాలు మీ హక్కు.. గత సర్కారు నియామకాలు చేపట్టకపోవడం వల్ల పదేళ్లు మీరు నష్టపోయారు. జాబ్ క్యాలెండర్‌తో పాటుగా కారుణ్య నియామకాలు కూడా చేపట్టాల్సిందే.. తెలంగాణ సాధనలో నిరుద్యోగుల పాత్ర మరువలేనిది.. స్వరాష్ట్రం వచ్చినా నిరుద్యోగుల కలలు నెరవేరలేదు.. పేదలు, బడుగు బలహీన వర్గాలకు చెందినవారే పోటీ పరీక్షలకు సిద్ధమవుతారు.. నిరుద్యోగుల కష్టాలను ప్రజా ప్రభుత్వం గుర్తించింది. అందుకే ఏడాదిలోనే 59 వేల ఉద్యోగాలను ఇచ్చాం..నిరుద్యోగులను నిర్లక్ష్యం చేయడం వల్లే బీఆర్ఎస్ ఓడిపోయింది.. కారుణ్య నియామకాలపై మాట్లాడే హక్కు బీఆర్ఎస్‌కు లేదు' అని అన్నారు.


2 లో

# భారత్

## నా హృదయానికి నచ్చింది : మిస్ వరల్డ్ క్రిస్టినా

భారత్‌లో తనకు చాలా గొప్పగా స్వాగతం పలికారని, తన హృదయంలో ఈ దేశానికి చాలా ప్రాధాన్యత ఉందని మిస్ వరల్డ్ క్రిస్టినా పిస్కోవా అన్నారు. మిస్ వరల్డ్ పోటీల నిర్వహణ ఏర్పాట్లపై నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. భారత సంస్కృతి, కళలు చాలా గొప్పగా ఉన్నాయని చెప్పారు. ఇక్కడ స్ఫూర్తి లభిస్తోందని, విలువలు బోధిస్తారని చెప్పారు.

# రేవంత్ రెడ్డి పాపమే

## రైతన్నకు శాపంలా మారింది


2 లో

- కాంగ్రెస్ తెచ్చిన కరువే కారణం, పంటలు ఎండిపోతున్నాయి
- కాళేశ్వరం నీళ్ళు తీసుకురావడం కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేకపోయింది
- కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంఐఎంపై చర్యలు తీసుకునే దమ్ము ఉందా..?
- వానపాములు కూడా నాగుపాముల్లాగా బుస కొడుతున్నాయి - రేవంత్‌పై సెటైర్లు
- ఏప్రిల్ 27 వరంగల్ సభలో గులాబీ సైన్యం అడుగుపెట్టాలి

తెలంగాణ వ్యాప్తంగా పంటలు ఎండుతున్నాయి అంటే కాలం తెచ్చిన కరువు కాదు కాంగ్రెస్ తెచ్చిన కరువే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి పాపమే రైతన్నకు శాపంలా మారిందని పేర్కొన్నారు. సూర్యాపేటలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ మీటింగ్‌లో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.

రైతులకు రావాల్సిన 37 వేల కోట్ల రూపాయలు ఢిల్లీలో రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ ఖర్గే ఖాతాల్లో టింగు టింగు మనీ పడుతున్నాయి. కేసీఆర్ కాంగ్రెస్ సన్నాసులను నమ్మితే రైతుబంధుకి రామ్ రామ్ అయితదని ముందే చెప్పిండు. అదే ఇవాళ జరిగింది. నీళ్ల మంత్రి నల్లగొండలోనే ఉన్నా చుక్కనీరు తేలేకపోతున్నారు. ఎస్ఎల్బీసీ ప్రమాదం జరిగితే ఒక మంత్రి పోయి చాపల కూర చేపించుకొని తిన్నాడు అని కేటీఆర్ విమర్శించారు.

హరీష్‌రావుకు భారీ ఊరట..

# కేసు కొట్టివేత




2 లో

రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి హరీష్ రావు , మాజీ డీసీపీ రాధాకిషన్ రావుకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. ఫోన్‌టాపింగ్ కేసులో ఎఫ్ఐఆర్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో ఫోన్ టాపింగ్ కేసు నమోదు అయ్యింది. రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు పోలీసులు. మాజీ మంత్రి హరీష్‌రావు, మాజీ డీసీప రాధాకిషన్ రావులను నిందితులుగా చేర్చారు. ఈ కేసులో ఇప్పటికే వాదనలు ముగియగా.. ఈరోజు హైకోర్టు తీర్పు వెలువరించింది. ఫోన్ ట్యాపింగ్ కేసును కొట్టివేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.

## బెట్టింగ్ యాప్‌లపై స్పందించిన ప్రకాష్ రాజ్


2 లో


2 లో

# డిసెంబర్ నాటికి

## టార్గెట్ కంప్లీట్ చేస్తాం: మంత్రి కోమటిరెడ్డి

తెలంగాణ బడ్జెట్ పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. గురువారం ఆయన నల్లగొండలో మీడియాతో మాట్లాడుతూ.. అందరికీ ప్రతిఫలాలు అందించే విధంగా బడ్జెట్ ఉందని అన్నారు. బడ్జెట్లో ఇరిగేషన్ పెద్దపీటవేయగా.. అందులో నల్గొండ జిల్లా ముందుందన్నారు. నల్గొండ జిల్లాలో ఈ రబీలో లక్ష ఎకరాల ఆయకట్టు పెరిగడంతో ధాన్యం దిగుబడి పెరిగిందని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని పేర్కొన్నారు.

## నేటిమాట

"కష్టపడితే ఫలితం లభించక మానదు. నీతి మార్గంలో నడిస్తే ఎప్పుడూ గెలుస్తావు."



- సుభాష్ చంద్ర బోస్

# వీరంతా శాశ్వత ఎమ్మెల్యేలు కావాలి


2 లో

ప్రజా సమస్యలపై సభలో హోరాహోరీగా పోరాడిన.. లాబీల్లో ఆప్యాయంగా పలకరించుకోవటం ఆరోగ్యకరమైన రాజకీయమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఈ తరహా స్ఫూర్తిదాయక రాజకీయాలు నేడు కలుషితమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం విజయవాడలోని ఏ కన్వెన్షన్ సెంటర్‌లో ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ లకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. అసెంబ్లీ అనేది ప్రజలకు జవాబుదారీ కానీ.. ప్రతిపక్షానికి కాదని ఆయన స్పష్టం చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో బూతులు విన లేక ప్రజలు టీవీలు కట్టేసే పరిస్థితి గత ఐదేళ్లలో మనం చశామన్నారు.

# ఎస్సీ వర్గీకరణ

## సాధించిన ఘనత సీఎం చంద్రబాబుదే..


2 లో

ఏపీలో గత రెండు రోజులు జరిగిన క్రీడల పోటీల విజేతలకు బహుమతులను సీఎం చంద్రబాబు, డిప్యుటీ సీఎం పవన్ కళ్యాణ్, స్పీకర్ అయ్యన్న పాత్రుడు అందించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ సాధించిన ఘనత సీఎం చంద్రబాబు దే అన్నారు. కల్చరల్స్ చూస్తూ నేను చేసిన గబ్బర్ సింగ్ సినిమా గుర్తొచ్చింది.. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంతలా నవ్వడం ఎప్పుడూ చూడలేదు.. చంద్రబాబు లాంటి బలమైన నాయకుడిని కడుపుబ్బ నవ్వేలా చేసారు అని పేర్కొన్నారు.

# నిరుద్యోగులను నిర్లక్ష్యం చేయడం వల్లే బిఆర్ఎస్ ఓటమి: సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి

మాకు ఉద్యోగాలు ఇవ్వని మీకు ఉద్యోగాలు ఎందుకని నిరుద్యోగులు బీఆర్ఎస్‌ను ఓడించారని అన్నారు.

'నిరుద్యోగుల బాధలు ఏంటో నాకు తెలుసు. అందుకే ఖాళీలను పెండింగ్ ఉంచొద్దని ఆదేశాలిచ్చాను... పరీక్షలు నిర్వహించి నెలల వ్యవధిలోనే ఫలితాలు వెల్లడించాం.. 30, 40 రోజుల్లో గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 ఉద్యోగాల నియామకాలు పూర్తి చేస్తాం.. ఉద్యోగాలు ఇచ్చినా ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయి" అని సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు.

కాగా, గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 ఫలితాలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఇటీవలే వెలువరించిన విషయం తెలిసిందే.

అంతేకాదు, ముఖ్యమంత్రి పదవి చేపట్టడం కన్నా.. జడ్పీటీసీగా విజయం సాధించినప్పుడే ఎక్కువ సంతోషం కలిగిందని రేవంత్‌రెడ్డి అన్నారు. మొదటిసారిగా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. రేవంత్ రెడ్డికి పాలనపై పట్టురాలేదని అంటున్నారని.. ఈటల, రాజయ్య వంటి వారిని కారణం లేకుండా తొలగిస్తే పట్టువచ్చినట్టా? సచివాలయానికి రాని ఆయనకు పట్టు ఉందట అంటూ వ్యాఖ్యానించారు. అంతేకాదు, "తనను ఓడిస్తారని అంటున్నారని.. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించినందుకు ఓడిస్తారా? ఏడాదిలో రైతులకు రూ.21 వేలు కోట్లు రుణమాఫీ చేసినందుకు ఓడిస్తారా? ఏడాదిలోనే 59 వేల ఉద్యోగాలు కల్పించినందుకు ఓడిస్తారా?" అని సీఎం రేవంత్ ప్రశ్నించారు. దేశంలో ఏడాదిలో ఇన్ని ఉద్యోగాలు ఇచ్చిన దాఖలాలు లేవని అన్నారు.

వాళ్లకు టీటీడీ ఉంటే.. మనకు వైటీడీ ఉంది.. ప్రతీసారి అడుక్కోవడం ఏంటి..?

తిరుమల దర్శనం గురించి గత కొంత కాలంగా తెలంగాణ ప్రజాప్రతినిధులు చేస్తున్న వ్యాఖ్యలపై సంచలన కామెంట్స్ చేశారు సీఎం రేవంత్ రెడ్డి. తిరుమల దేవస్థానం దర్శనం గురించి ఏపీ ప్రభుత్వాన్ని, టీటీడీ అధికారులను ప్రతీసారి అడుక్కోవడం ఏంటని ప్రశ్నించారు. "వాళ్లకు టీటీడీ ఉంటే మనకు వైటీడీ (యాదగిరిగుట్ట దేవస్థానం) లేదా. ఎందుకు ప్రతీసారి బతిమాలుకోవడం. భద్రాచలంలో రాముడు లేడా.. మనకు శివుడి ఆలయాలు ఏమైనా తక్కువ ఉన్నాయా..?" అంటూ ప్రశ్నించారు. టీటీడీ వెళ్లి బతిమాలుకునే బదులు తెలంగాణలో ఉన్న ఈ ఆలయాలకు వెళ్లొచ్చని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత తెలంగాణ ప్రజా ప్రతినిధులకు తిరుమలలో సరైన గౌరవం ఇవ్వడం లేదని చాలా కాలంగా తెలంగాణ నేతలు విమర్శిస్తున్న విషయం తెలిసిందే. ఎమ్మెల్యే సిఫారసు లెటర్ ఇచ్చినప్పటికీ టీటీడీ అధికారులు పట్టించుకోవడం లేదని ఎమ్మెల్యేలు, ఎంపీలు పలుమార్లు విమర్శించారు. ఈ విషయంలో ఏపీ ప్రభుత్వంతో మాట్లాడాల్సిందిగా సీఎం రేవంత్ కు నేతల నుంచి విజ్ఞప్తులు అందాయి. దీనిపై తాజాగా సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# నేను భారాస ఎమ్మెల్యేగానే ఉన్నా..




తాను భారాస ఎమ్మెల్యేగానే కొనసాగుతున్నానని, ఎప్పుడూ పార్టీ మారలేదని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు తాజాగా సుప్రీం కోర్టుకు అఫిడవిట్ సమర్పించారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై దాఖలు చేసిన అనర్హత పిటిషన్లపై తెలంగాణ స్పీకర్ వేగంగా నిర్ణయం తీసుకొనేలా ఆదేశించాలని కోరుతూ భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ దాఖలు చేసిన కేసులో సుప్రీంకోర్టు జారీచేసిన నోటీసులకు ఆయన స్పందించారు. కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను ముగించాలని కోరారు.

"నేను అసెంబ్లీకి ఎన్నికైన నాటినుంచి భారాస సభ్యుడిగానే కొనసాగుతున్నాను. 2024 జులై 15న రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిశా. పూర్తిగా నా వ్యక్తిగత హోదాలో మర్యాదపూర్వకంగానే భేటీ అయ్యా. అందులో రాజకీయ ప్రయోజనం, పార్టీ మారే ఉద్దేశం ఏమాత్రం లేవు. అయితే ఆ సంఘటనను మీడియా సంచలనాత్మక రీతిలో విస్తృతంగా ప్రచారం చేసింది. నేను భారాసను వీడి కాంగ్రెస్‌లో చేరినట్లు నిరాధారంగా పేర్కొంది. ఆ కథనాలే నేను పార్టీ మారానన్న భావనను కల్పించాయి. వాటి ఆధారంగానే నాపై అనర్హత వేటు వేయాలని కోరుతూ భారాస పార్టీ సహచరుడు చింతా ప్రభాకర్ 2024 జులై 16న తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ ముందు పిటిషన్ దాఖలు చేశారు. ఎమ్మెల్యేగా నన్ను అనర్హుడిగా ప్రకటించాలని కోరారు.

ఆ పిటిషన్ ఆధారంగా చాలా ప్రొసీడింగ్స్ మొదలయ్యాయి. ఇప్పుడు సుప్రీంకోర్టు ముందున్న రిట్ పిటిషన్ కూడా అందులో ఒకటి. నేను తొలినుంచీ భారాస పార్టీ సభ్యుడిగానే ఉన్నా. ఏ స్థాయిలోనూ నేను పార్టీ వదల్లేదు. వేరే పార్టీలో కూడా చేరలేదు. అందువల్ల పార్టీ ఫిరాయించానన్న పేరుతో నాపై అనర్హత వేటు వేసే ప్రశ్న ఉత్పన్నం కాదు. భారాస టికెట్‌పై గెలిచిన నేను ఆ పార్టీ ఎమ్మెల్యేగానే కొనసాగుతున్నా. అందువల్ల నన్ను అనర్హుడిగా ప్రకటించాలన్న విజ్ఞప్తి చెల్లుబాటు కాదు. కాబట్టి నాపై దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను ముగించండి" అని గూడెం మహిపాల్‌రెడ్డి అఫిడవిట్ ద్వారా కోర్టుకు విన్నవించారు.

# ఎల్‌ఆర్‌ఎస్‌పై ఎన్నో ఆశలు



వచ్చే ఆర్థిక సంవత్సరంలో లేఅవుట్ల క్రమబద్ధీకరణ పథకం(ఎల్ఆర్ఎస్) ద్వారా రూ.19 వేల కోట్లకుపైగా ఆదాయం వస్తుందని 2025-26 బడ్జెట్ అంచనాల్లో ప్రభుత్వం పేర్కొంది. రాష్ట్రంలో స్థిరాస్తి వ్యాపారం పుంజుకోవడంతోపాటు పలు రకాల వనరుల ద్వారా ఆదాయం పెరుగుతుందని భావిస్తోంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.18,228 కోట్లు వస్తుందని ఆశించగా రూ.14,692 కోట్లకు పరిమితమైంది. 2023-24లో రూ.14,295 కోట్లు వచ్చింది.

2024-25లో స్టాంపుల (నాన్-జ్యుడిషియల్) విక్రయాల ద్వారా రూ.403 కోట్ల రాబడి వస్తుందని అంచనా వేయగా.. రూ.750 కోట్లు వచ్చింది.

2024-25లో దస్తావేజుల రిజిస్ట్రేషన్ల ద్వారా రూ.16,211 కోట్లు వస్తాయని అంచనా వేయగా.. రూ.12,250 కోట్లు వచ్చాయి.

2024-25లో రిజిస్ట్రేషన్ల రుసుం ద్వారా రూ.1,399 కోట్లను అంచనా వేయగా రూ.1,482 కోట్లు వచ్చాయి.

అనుమతి లేని లేఅవుట్ల క్రమబద్ధీకరణకు రాష్ట్రవ్యాప్తంగా 25.67 లక్షలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. వీటిలో పురపాలక సంఘాల పరిధిలో 10.54 లక్షలు, గ్రామపంచాయతీల పరిధిలో 10.76 లక్షలు, మిగిలినవి కార్పొరేషన్లలో వచ్చాయి. ఇవి ప్లాట్లకు సంబంధించినవి. మరో 13,321 లేఅవుట్ల దరఖాస్తులు ఉన్నాయి. వీటిని క్రమబద్ధీకరిస్తే ప్రభుత్వానికి ఫీజుల రూపేణా ఆదాయం సమకూరనుంది

# రేవంత్ రెడ్డి పాపమే రైతన్నకు శాపంలా మారింది

మొదటి పేజీ తరువాయి

అధికారం మాత్రమే పోయింది ప్రజల్లో అభిమానం మాత్రం అలాగే ఉంది. చీకటిని చూస్తేనే వెలుగు విలువ తెలుస్తుంది గాడిదని చూస్తేనే గుర్రం విలువ తెలుస్తుంది. అట్లనే కాంగ్రెస్ కంచర గాడిదలను చూసిన తర్వాతనే ప్రజలకు కేసీఆర్ గొప్పతనం తెలిసి వచ్చింది. కేసీఆర్ ఉన్నప్పుడు వచ్చిన నీళ్లు కాంగ్రెస్ ఉన్నప్పుడు ఎందుకు రావడం లేదని అడిగితే ఏ ఒక్క కాంగ్రెస్ నేత సమాధానం చెప్పడం లేదు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం నుంచి నీళ్ళు రాకపోతే మరిప్పుడు కాంగ్రెస్ కట్టిన ఎస్సారెస్పీ నుంచి నీళ్లు ఎందుకు రావడం లేదు. కేసీఆర్ మీద ఉన్న గుడ్డి ద్వేషంతో మేడిగడ్డ చిన్న పర్రెను రిపేరు చేయించకుండా గోదావరి నీళ్లను ఆంధ్రకు వదిలేస్తున్నారు. కృష్ణానదిలో 36 శాతం నీళ్లను కేసీఆర్ ప్రభుత్వం వాడుకుంది. కానీ ఈ కాంగ్రెస్ సన్నాసుల ప్రభుత్వం 24 శాతం నీళ్లను కూడా వాడుకోలేదు. నీళ్లు వాడుకునే తెలివి లేదు. నీటిని పొదుపు చేసుకునే తెలివి లేదు. చెరువులనునింపే తెలివి లేదు. భూగర్భ జలాలను పెంచే తెలివి లేదు అని కేటీఆర్ మండిపడ్డారు.

కాంగ్రెస్ వైఫల్యాలను బిజెపి ప్రశ్నించదు. బడే భాయ్ మోడీ చోటే బాయ్ రేవంత్ మధ్య ఆ అండర్‌స్టాండింగ్ ఉంది. తెలంగాణకు గొంతుగా బిఆర్ఎస్ ఉండొద్దని కాంగ్రెస్ బీజేపీల ఉమ్మడి లక్ష్యం. కేసీఆర్ తెలంగాణ పక్షం కాంగ్రెస్ బిజెపి ఢిల్లీ పక్షం. రేవంత్ రెడ్డి అవినీతిని ఆధారాలతో సహా కేంద్ర ప్రభుత్వానికి సమర్పించిన ఇప్పటివరకు ఎలాంటి చర్య తీసుకోవడం లేదు. ఒక్కొక్క గ్రామం నుంచి బండ్లు కట్టుకుని వరంగల్ సభకు సూర్యాపేట, ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి ప్రజలు తరలి రావాలి. కాంగ్రెస్, బిజెపి గుండెల్లో రైళ్లు పరిగెత్తించాల్సిన సందర్భం ఏప్రిల్ 27.. రొక్కసారి గులాబీ సైన్యం కదం తొక్కాలి అని కేటీఆర్ పిలుపునిచ్చారు.

**వానపాములు కూడా నాగుపాముల్లా బుస కొడుతున్నాయి.. సీఎం రేవంత్‌పై కేటీఆర్ సెటైర్లు**

రేవంత్ రెడ్డి ఒక రాజకీయ పిగ్మి. కేసీఆర్ మోకాలి ఎత్తుకు సరిపోనోడు కూడా ఆహో ఓహో అని గర్జిస్తున్నాడు. గ్రామ సింహాలు కూడా సింహాల్లాగా ఎగురుతున్నాయి. వానపాములు కూడా నాగుపాముల్లాగా బుస కొడుతున్నాయి. అలాంటి పరిస్థితి రాష్ట్రంలో వచ్చింది. 2001లో గులాబీ జెండా ఎగురేసి.. ఒక్కడిగా బయల్దేరి శూన్యం నుంచి సునామీ సృష్టించి తెలంగాణ సాధించిన మహా నాయకుడు కేసీఆర్. ఇది ఏ రాజకీయ మరగుజ్జు ఔనన్నా కాదన్నా.. వానపాములు నాగుపాములై బుసకొట్టినట్టు యాక్టింగ్‌లు చేసినా కేసీఆర్ అనవాళ్లు చెరిపేస్తామని డైలాగులు కొట్టినా.. చరిత్ర చెరిపేయలేని సత్యం ఏదంటే కేసీఆర్ లేకపోతే తెలంగాణ రాష్ట్రం లేదు అనేది అక్షర సత్యం. ఎవరు ఔనన్నా కాదన్నా ఇది వాస్తవం. కేసీఆర్ వెంట ఎందరో నడిచారు. ఎందరో ఆత్మబలిదానాలు చేసుకున్నారు. చివరకు చావు నోట్లో తలపెట్టి కేసీఆర్ తెలంగాణను సాధించారు అని కేటీఆర్ తెలిపారు.

ఎంఐఎంపై చర్యలు తీసుకునే దమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందా..? : కేటీఆర్

సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి చెప్పిన ఏతుల వెంకటయ్య కథ విని కాంగ్రెస్ ప్రభుత్వానికి బర్దాష్ కాలేదు.. అందుకే ఆయనను సస్పెండ్ చేశారు అని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. మరి ఇది అసెంబ్లీ.. గాంధీ భవన్ కాదు అన్న ఎంఐఎం ఎమ్మెల్యేపై చర్యలు తీసుకునే దమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందా..? అని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు.

స్పీకర్ పదవికి కుల, మత పట్టింపులు ఉండవు. స్పీకర్ పదవి అంటే బీఆర్ఎస్‌కు ఎంతో గౌరవం. ప్రసాద్ కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడంలో మా పాత్ర కూడా ఉంది. శాసనసభ మన అందరిదీ అన్న జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేస్తే, గాంధీభవన్ లెక్క సభను నడుపుతున్నారని అన్న అక్బరుద్దీన్ ఓవైసీ మీద చర్యలు తీసుకోలేదు. మజ్లిస్ మీద చర్య తీసుకునే దమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదా..? పంచ పాండవుల మాదిరి ఆ కౌరవసభలో 100 మందిని ఎదుర్కొంటున్నది కేసీఆర్ గులాబీ దండు మాత్రమే అని కేటీఆర్ తెలిపారు.

ప్రతి గ్రామం నుంచి వరంగల్ సభకు కార్యకర్తలు తరలి రావాలి. గులాబీ జెండా కప్పుకున్న ప్రతి బిడ్డ వరంగల్ రావాలి. వరంగల్ సభ తర్వాత మే నెలలో పార్టీ సభ్యత్వ నమోదు ప్రారంభమవుతుంది. కొత్త కమిటీలను పటిష్టంగా నిర్మించుకుందాం. గ్రామస్థాయి వార్డు స్థాయి, బూత్ స్థాయి, రాష్ట్ర కమిటీ దాకా అద్భుతంగా కమిటీలను ఏర్పాటు చేసుకుందాం. కష్టకాలంలో పార్టీనే నమ్ముకొని ఉన్న వారికే పెద్దపీట వేస్తాం. వారికే అవకాశాలు ఇస్తాం. చిన్న పెద్ద అనే తేడా పార్టీలో లేదు. పార్టీ ఆఫీసులను చైతన్య కేంద్రంగా మార్చుకొని కార్యకర్తలకు అద్భుతంగా శిక్షణ ఇస్తాం అని కేటీఆర్ స్పష్టం చేశారు.

చివరి సంవత్సరంలో ఏదో ఒక పథకం ఇచ్చినట్టు చేస్తే ప్రజలు తమనే మళ్లీ గెలిపిస్తారన్న నమ్మకంతో కాంగ్రెస్ నేతలు ఉన్నారు. ఈ విషయాలను ప్రజలకు అర్థమయ్యేలా గులాబీ కార్యకర్తలే చెప్పాలి. బీఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావాలంటే కేసీఆర్ లాగా ప్రతీ కార్యకర్త కథానాయకుడిలాగా విజృంభించాలి. ఏప్రిల్ 27 నాడు దానికి తొలి అడుగు పడాలి. ఈ సంవత్సరం అంతా బీఆర్ఎస్ పోరాటనామ సంవత్సరం అని కేటీఆర్ పేర్కొన్నారు

# డిసెంబర్ నాటికి టార్గెట్ కంప్లీట్ చేస్తాం: మంత్రి కోమటిరెడ్డి

తెలంగాణ బడ్జెట్ పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. గురువారం ఆయన నల్లగొండలో మీడియాతో మాట్లాడుతూ.. అందరికీ ప్రతిఫలాలు అందించే విధంగా బడ్జెట్ ఉందని అన్నారు. బడ్జెట్లో ఇరిగేషన్ పెద్దపీటవేయగా.. అందులో నల్గొండ జిల్లా ముందుందన్నారు. నల్గొండ జిల్లాలో ఈ రబీలో లక్ష ఎకరాల ఆయకట్టు పెరిగడంతో ధాన్యం దిగుబడి పెరిగిందని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని పేర్కొన్నారు.

బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టుకు బడ్జెట్లో రెండింతలు నిధులు పెంచారని సంతోషం వ్యక్తం చేశారు. బ్రాహ్మణ వెల్లంలలో నీళ్లు నింపడం ద్వారా భూగర్భ జలాలు పెరిగాయని.. కాలువలు, ప్రాజెక్టు పనులు పూర్తి చేసేందుకు గాను రూ.37 కోట్ల రూపాయలను విడుదల చేశామని చెప్పారు. డిసెంబర్ నాటికి లక్ష ఎకరాలకు నీరివ్వాలన్న లక్ష్యాన్ని పూర్తి చేస్తామని అన్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో 8 మంది చనిపోవడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు.

పాఠశాల విద్యలో భాగంగా రూ.11 వేల కోట్ల రూపాయలతో 58 ఇంటిగ్రేటెడ్ పాఠశాలు ఒక్కొక్కటి రూ.200 కోట్లతో నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. ఇందులో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అన్ని వర్గాల పిల్లలకు 6 నుండి 12వ తరగతి వరకు ఉచిత విద్యను అందిస్తామని చెప్పారు. ఆర్ అండ్ బీ బడ్జెట్లో భాగంగా రూ.5900 కోట్లతో 12,000 కిలోమీటర్ల రోడ్లకు వచ్చేనెల 2న టెండర్లు పిలువనున్నామని తెలిపారు. నూతన హైకోర్టు భవనం, రూ.2700 కోట్లతో ఉస్మానియా ఆసుపత్రి నూతన భవన నిర్మాణం జరుగుతుందన్నారు.

# హరీష్‌రావుకు భారీ ఊరట.. కేసు కొట్టివేత

రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి హరీష్ రావు , మాజీ డీసీపీ రాధాకిషన్ రావుకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. ఫోన్‌టాపింగ్ కేసులో ఎఫ్ఐఆర్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో ఫోన్ టాపింగ్ కేసు నమోదు అయ్యింది. రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు పోలీసులు. మాజీ మంత్రి హరీష్‌రావు, మాజీ డీసీప రాధాకిషన్ రావులను నిందితులుగా చేర్చారు. ఈ కేసులో ఇప్పటికే వాదనలు ముగియగా.. ఈరోజు హైకోర్టు తీర్పు వెలువరించింది. ఫోన్ ట్యాపింగ్ కేసును కొట్టివేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.

ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదు అయిన విషయం తెలిసిందే. పంజాగుట్ట పీఎస్‌లో నమోదైన రెండో ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలంటూ తెలంగాణ హైకోర్టులో హరీష్ రావు, రాధాకిషన్‌రావు వేసిన పిటిషన్‌పై సుదీర్ఘంగా వాదనలు జరిగాయి. ఈ క్రమంలో రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదుపై పంజాగుట్ట పోలీసులు చేసిన ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేస్తూ న్యాయస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఎఫ్ఐఆర్‌లో హరీష్‌రావుతో పాటు రాధాకిషన్‌రావును నిందితులుగా చేర్చారు. ఇప్పటికే ఇరు వాదనలు పూర్తవడంతో తీర్పును వెలువరించింది న్యాయస్థానం. ఇద్దరిపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ తెలంగాణ హైకోర్టు కీలక తీర్పును వెల్లడించింది.

అధికారంలో ఉన్న సమయంలో తన ఫోన్‌ను ట్యాప్ చేసి.. తనను ఇబ్బందులకు గురిచేశారని.. వారి వల్ల తనకు ప్రాణహానీ ఉందంటూ రియల్‌ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ కొంతకాలం క్రితం మీడియాతో మాట్లాడారు. చక్రధర్ ఇచ్చిన సమాచారం, ఆయన ఇచ్చిన ఎవిడెన్స్‌ను ఆధారంగా చేసుకుని పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. కానీ అందులో సరైన ఆధారాలు లేవని హరీష్ రావు తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. హరీష్‌రావు, రాధాకిషన్ వాదనలతో ఏకభవించిన హైకోర్టు.. పంజాగుట్టలో నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ తీర్పు ఇచ్చింది

# భారత్ నా హృదయానికి నచ్చింది: మిస్ వరల్డ్ క్రిస్టినా

భారత్‌లో తనకు చాలా గొప్పగా స్వాగతం పలికారని, తన హృదయంలో ఈ దేశానికి చాలా ప్రాధాన్యత ఉందని మిస్ వరల్డ్ క్రిస్టినా పిస్కోవా అన్నారు. మిస్ వరల్డ్ పోటీల నిర్వహణ ఏర్పాట్లపై నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. భారత సంస్కృతి, కళలు చాలా గొప్పగా ఉన్నాయని చెప్పారు. ఇక్కడ స్ఫూర్తి లభిస్తోందని, విలువలు బోధిస్తారని చెప్పారు. భిన్నత్వంలో ఏకత్వం ఎంతో గొప్ప భావన అని పేర్కొన్నారు. "ఎన్నో భాషలు ఉన్నా అంతా ఒక్కటిగా ఉండటం భారత్ స్ఫూర్తి. మిస్ వరల్డ్ కూడా భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక" అని క్రిస్టినా పిస్కోవా అన్నారు. 72వ మిస్ వరల్డ్ పోటీలకు తెలంగాణ వేదిక కానుంది. మే నెలలో హైదరాబాద్‌లో పోటీలు ప్రారంభం కానున్నాయి.

తెలంగాణకు 2,500 ఏళ్ల చరిత్ర: స్మితా సభర్వాల్

తెలంగాణ త్రిలింగ దేశంగా ప్రాముఖ్యత కలిగిందని, ఈ ప్రాంతానికి 2,500 ఏళ్ల చరిత్ర ఉందని పర్యటక శాఖ కార్యదర్శి స్మితా సభర్వాల్ అన్నారు. రాష్ట్రం ఏర్పడిన 11 ఏళ్లలో ఎంతో వృద్ధి సాధించామని చెప్పారు. రామప్ప, వేయి స్తంభాల ఆలయం, చార్మినార్, గోల్కొండ కోట లాంటి ఎన్నో గొప్ప కట్టడాలు ఇక్కడ ఉన్నాయని వివరించారు. మేలో మిస్ వరల్డ్ పోటీలను తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మెడికల్ టూరిజంలో తెలంగాణకు ఎంతో ప్రాముఖ్యత ఉందని.. సినిమా, ఆహార రంగాల్లో పెట్టింది పేరన్నారు

# వీరంతా శాశ్వత ఎమ్మెల్యేలు కావాలి

మొదటి పేజీ తరువాయి

కౌరవ సభను గౌరవ సభగా మార్చి చూపించామని ఆయన తెలిపారు. ప్రస్తుతమున్న ఎన్డీఏ ఎమ్మెల్యేలు శాశ్వతంగా ఎమ్మెల్యేలుగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. జీవితంలో ఎన్నో కార్యక్రమాలు చూశా కానీ.. సభ్యుల్లో ఇంత అసాధారణ ప్రతిభ మాత్రం ఇప్పుడే చూస్తున్నానన్నారు. నలుగురు పిల్లల్ని కనాలనే సీరియస్ విషయాన్ని హాస్య సందేశంతో చాలా చక్కగా అర్థమయ్యేలా ప్రదర్శించారని తెలిపారు.

అమాయక కార్యకర్తగా, పాత తరం ఎమ్మెల్యేగా జీవీ ఆంజనేయులు ప్రతిభ అద్భుతమని ప్రశంసించారు. ఈశ్వరరావు అసందర్భ పాటలకు నవ్వు ఆపుకోవడం తన వల్ల కాలేదన్నారు. రోజు ఇలానే నవ్వుకుంటే ఇక ఆసుపత్రులతో పని ఉండదన్నారు. క్రీడా సాంస్కృతిక కార్యక్రమాలకు బడ్జెట్ పెంచాల్సిన అవసరం ఉందని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఎక్స్ ట్రా ఎనర్జీతో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారని ప్రశంసించారు. అందరినీ సంతృప్తి పరిచాననే ఆనందం అయ్యన్నపాత్రుడిలో కనిపిస్తోందని సీఎం చంద్రబాబు ఛలోక్తి విసిరారు. కూచిపూడి తనకెంతో ఇష్టమైన కళ అని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. ప్రధాని రాజధాని అమరావతికి వచ్చినప్పుడు కూచిపూడి నృత్య ప్రదర్శన ఆయన ముందు ఉంటుందన్నారు. వచ్చే ఏడాది ఇంత కంటే ఘనంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తామని సీఎం చంద్రబాబు వెల్లడించారు.


ఈ సాంస్కృతిక కార్యక్రమానికి సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేష్ తదితరులు హాజరయ్యారు. క్రీడా,సాంస్కృతిక పోటీల్లో విజేతలకు ముఖ్యమంత్రి చంద్రబాబు బహుమతులు అందచేశారు. మరోవైపు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు నేటితో ముగిశాయి. నేపథ్యంలోఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు డిన్నర్‌ను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఏర్పాటు చేశారు.

# బెట్టింగ్ యాప్‌లపై స్పందించిన ప్రకాష్ రాజ్

బెట్టింగ్ యాప్‌ల వ్యవహారం తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంపై ప్రముఖ నటుడు ప్రకాష్ రాజ్ స్పందించారు. ఎక్స్ వేదికగా ఆయన గురువారం వీడియో విడుదల చేశారు. తాను చేసిన యాడ్ గురించి చర్చ జరుగుతున్నట్లు తనకు తెలిసిందన్నారు. 2016లో ఆ యాడ్ సంస్థ తన వద్దకు వచ్చిందని చెప్పారు. అయితే తాను ఈ యాడ్ చేసిన మాట వాస్తమని ఆయన ఒప్పుకున్నారు. ఆ యాడ్ చేయడం తప్పని కొన్ని నెలల్లోనే తాను తెలుసుకున్నానన్నారు. 2017లో ఆ ఒప్పందాన్ని పొడిగిస్తామని ఆ యాడ్ సంస్థ వారు తనను కోరారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. కానీ ఆ యాడ్‌ను ప్రసారం చేయవద్దని వారిని తాను కోరినట్లు తెలిపారు. 9 ఏళ్ల కిందట ఏడాది ఒప్పందంతో ఆ యాడ్ చేశానని ప్రకాష్ రాజ్ వివరించారు.

తాను ప్రస్తుతం ఏ గేమింగ్ యాప్‌లకు ప్రచారకర్తగా పని చేయడం లేదని స్పష్టం చేశారు. ఇక 2021లో ఆ సంస్థను మరో సంస్థకు విక్రయిస్తే.. సోషల్ మీడియాలో వాళ్లు తన ప్రకటన వాడారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తన ప్రకటన వాడినందుకు ఆ సంస్థకు లీగల్ నోటీసులు పంపానని చెప్పారు. అయితే ఈ బెట్టింగ్‌ల యాప్‌ల కారణంగా.. అందులో నటించిన సెలబ్రెటిలను పోలీసులు పిలుస్తున్నట్లు మీడియాలో కథనాలు వెలువడుతున్నాయన్నారు. కానీ తనను ఇంత వరకు పోలీసులు పిలవ లేదని చెప్పారు. ఓ వేళ పోలీసులు పిలిస్తే.. వెళ్లి.. వారికి తాను వివరణ ఇస్తానని స్పష్టం చేశారు. ప్రస్తుతం తాను షూటింగ్‌లో భాగంగా ఓ గ్రామంలో ఉన్నానని ప్రకాష్ రాజ్ వివరించారు.

# 800 కేసులు.. 24 మందికి నోటీసులు.. కంప్లీట్ డీటైల్స్



మేటర్ మాంచి రంజు మీదుంది. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ కేసులు కాక రేపుతున్నాయి. సెలబ్రిటీలు బెంబేలెత్తి పోతున్నారు. పోలీస్ కేసులతో పరేషాన్ అవుతున్నారు. దగ్గుబాటి రానా, విజయ్ దేవరకొండ, నిధి అగర్వాల్, అనన్య, మంచు లక్ష్మీ లాంటి ప్రముఖుల నుంచి.. శ్రీముఖి, విష్ణుప్రియ, సన్నీ యాదవ్, సాయి, శ్యామల వరకు.. అనేక మందిపై FIR రిజిస్టర్ కావడం సోషల్ మీడియాలో ట్రెండింగ్ టాపిక్‌గా మారింది. ఇప్పటి వరకు 24 మందికి నోటీసులు జారీ చేశారు పోలీసులు. హవాలా, మనీలాండరింగ్ జరిగిందనే అనుమానం ఉండటంతో ఈడీ కూడా రంగంలోకి దిగింది.

యాంకర్ విష్ణుప్రియ లాయర్ తో పాటు వచ్చి.. పంజాగుట్ట పోలీసుల ముందు విచారణకు హాజరయ్యారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ వెనుక జరిగిన ఆర్థిక లావాదేవీల గురించి అడిగారు. ఇదే కేసులో హర్షసాయి, ఇమ్రాన్ ఖాన్‌లు దుబాయ్ పారిపోయినట్లు డౌట్. వీరిద్దరు ఎక్కడున్నారని పోలీసులు ఆరా తీస్తున్నారు. ఫ్రెండ్స్, ఫ్యామిలీ మెంబర్స్‌పై నిఘా పెట్టారు. ఇప్పటికైతే హడావుడి బానే చేస్తున్నారు కానీ.. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ కేసులో వీళ్లందరినీ అరెస్ట్ చేస్తారా? కఠిన శిక్షలు విధిస్తారా? కేసులు పెట్టి వదిలేస్తారా? ఎంక్వైరీతో డైలీ సీరియస్ నడిపిస్తారా? ఇలా రకరకాల చర్చ.. రచ్చ నడుస్తోంది.

వందలాది కేసులు.. బెట్టింగ్ యాప్స్‌కు చెక్

ఆన్లైన్ బెట్టింగ్ ఇల్లీగల్ అని.. తెలంగాణలో బెటింగ్ యాప్స్ పై 2017 నుంచి బ్యాన్ ఉందని సైబర్ సెక్యూరిటీ బ్యూరో DG శికా గోయల్ బిగ్ టీవీతో చెప్పారు. ఇప్పటి వరకు 108 బెట్టింగ్ యాప్స్ ను ఆన్లైన్ నుంచి డిలీట్ చేశామని.. 800 వరకు కేసులు నమోదయ్యాయని తెలిపారు. దేశంలో 8 రాష్ట్రాల్లో బెట్టింగ్ యాప్స్ పై నిషేధం ఉందని.. ఈజీగా డబ్బులు వస్తాయంటే ఎవరూ నమ్మొద్దని అన్నారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో తరఫున ఎప్పటికప్పుడు బెట్టింగ్ యాప్స్ పై నిఘా ఉంచుతున్నామని డీజీ శికా గోయల్ హెచ్చరించారు.

మెట్రోలో బెట్టింగ్ ప్రమోషన్.. కేసు పెట్టేనా?

కట్ చేస్తే.. లేటెస్ట్‌గా మరో ఇంట్రెస్టింగ్ మేటర్ ట్రోల్ అవుతోంది. హైదరాబాద్ మెట్రో రైల్‌లో ఓ బెట్టింగ్ యాప్ యాడ్స్ విస్తృతంగా ఉన్నాయి. మెట్రోలో ఫుల్ ప్రమోషన్ చేస్తున్నారు. లోపలా, బయటా.. రైల్ మొత్తం ఆ బెట్టింగ్ యాప్ స్టిక్కర్లే. మరి, వీటిని చూసి పబ్లిక్ టెంప్ట్ అవరా? మెట్రోలోనే యాడ్స్ ఇస్తే.. ఇది చట్టబద్ధమే అనుకొని డబ్బులు పెట్టి దివాళా తీయరా? ఓ వైపు ప్రభుత్వమే బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ నేరమని చెబుతోంది. ప్రమోట్ చేసిన వారిపై కేసులు పెడుతోంది. అలాంటప్పుడు.. PPP మోడల్‌లో పని చేస్తున్న హైదరాబాద్ మెట్రో రైల్‌లో బెట్టింగ్ యాప్ యాడ్ ఎలా ఇస్తారు? ఎలా ప్రమోట్ చేస్తారు? ఇది క్రైమ్ అని అధికారులకు తెలీదా? లేదా, ఆఫీసర్లు భారీగా ముడుపులు తీసుకున్నారా? డబ్బులిస్తే ఏ యాడ్ వేయమన్నా వేసేస్తారా? సామాన్యులకు ఓ రూల్.. మెట్రోకు మరో రూలా? ఇలా సోషల్ మీడియాలో హైదరాబాద్ మెట్రో అధికారులను కామెంట్స్‌తో చీల్చి చెండాడుతున్నారు నెటిజన్లు. మెట్రో సంస్థపై కూడా కేసులు పెట్టాలని డిమాండ్ చేస్తున్నారు. మరి, హైదరాబాద్ మెట్రోపై కేసు పెడతారా? మెట్రో పెద్దలను పోలీస్ స్టేషన్‌కు రప్పిస్తారా? చూడాలి .

# శ్రీ భవాని రామలింగేశ్వరస్వామి ఆలయంలో అగ్నిగుండాలు మహోత్సవం ముగిసింది



మోత్కూర్ 20మార్చ్ ( క్రాంతి న్యూస్)మోత్కూర్ పట్టణంలోని శ్రీ భవాని రామలింగేశ్వరస్వామి ఆలయంలో అగ్నిగుండాలు మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. బుధవారం రాత్రి 10:00 గంటలకు స్వామివారి శేషవాహనం ఊరేగింపుగా బయలుదేరి పురవీధుల గుండా భక్తులకు దర్శనం ఇచ్చారు. పురవీధుల గుండా స్వామి వారి ఊరేగింపు భక్తుల సందోహరమధ్య సాగింది. ఈ సందర్భంగా భక్తులు పూలు చల్లుతూ, హారతులు సమర్పించారు. శివనామ స్మరణ చేస్తూ, స్వామివారిని కృతజ్ఞతాభావంతో ఆరాధించారు. గురువారం తెల్లవారు జామున 6 :30 గంటల సమయంలో శేష వాహనంపై ఆలయానికి చేరుకున్న స్వామి, ఉత్సవ నిర్వాహకులు ఏర్పాటు చేసిన అగ్నిగుండాలను స్వామివారు, వారితో సేవకులు, భక్తుల నడకతో అగ్నిగుండాల కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. అగ్ని గుండాలు తొక్కుకుంటూ స్వామి ఆలయ ప్రవేశం చేశారు. ఆలయ ప్రవేశానికి ముందు గెలుపు కార్యక్రమం ఘనంగా జరిగింది. స్వామివారి అగ్నిగుండాల తొక్కింపు చూపరులను ఉత్కంఠకు గురిచేసింది. ఈ పవిత్ర ఘట్టాన్ని చూసేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై, తమ భక్తిభావాన్ని ప్రదర్శించారు. ఈ మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ పరిసరాలను తాగునీరు, ప్రసాదాల పంపిణీ, చేపట్టారు. పోలీస్ సిబ్బంది భద్రతా చర్యలను తీసుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ గుండగోని రామచంద్రు గౌడ్ భక్తులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, స్వామివారి కృపతో అందరికీ శుభాలు కలగాలని కోరుకున్నారు. ఈ పవిత్ర మహోత్సవంలో పాల్గొన్న భక్తులు స్వామివారి కృపకు పాత్రులవుతూ, తమ జీవితాల్లో స్వామి వారి చూపు ప్రసరించాలని ఆకాంక్షించారు.

## మోత్కూర్ మండల కాంగ్రెస్ కొత్త కమిటీ ఏర్పాటు



మోత్కూర్ 20మార్చ్ (క్రాంతి న్యూస్)మోత్కూరు మండలంలో కాంగ్రెస్ పార్టీ కొత్త కమిటీ ఏకగ్రీవంగా ఏర్పడింది.మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ నేతృత్వంలో నూతన కార్యవర్గ ఏకగ్రీవంగా ఎన్నుకోబడింది.ఉపాధ్యక్షులు గా బండ విజయ్ రెడ్డి, పానుగుళ్ళ రవి, ప్రధాన కార్యదర్శులు జినుకల కనకయ్య, బుశిపాక రమేష్, కార్యదర్శులు బత్తిని శంకర్, కప్పె వెంకన్న, కోశాధికారి తీగల నర్సిరెడ్డి, సహాయ కోశాధికారి కోసన ఉప్పలయ్య, కార్యవర్గ సభ్యులు చిందాల ఎల్లయ్య, వల్లందాస్ వెంకన్న, మెరుపు నర్సిరెడ్డి, పసునూరి సత్తిరెడ్డి, ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, నియామక పత్రాలను అందజేశారు. ఆయన మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి కొత్త కమిటీ అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ, గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, రాబోయే ఎన్నికల్లో విజయాన్ని సుగమం చేయడానికి అంకితభావంతో పనిచేస్తామని హామీ ఇచ్చారు

## విద్యుత్తు సిబ్బందికి పనిముట్లు పంపిణీ

నరసింహులపేట20మార్చ్ (క్రాంతి న్యూస్): అంతరాయం లేని విద్యుత్ సరఫరా చేయుటకు నరసింహుల పేట మండలంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని పెద్ద నాగారం సబ్ స్టేషన్ లో తొర్రూర్ డి ఈ మధుసూదన్ మరియు ఏ ఈ.పాండు విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యుత్ సిబ్బంది అందరు సకాలంలో అందుబాటులో ఉండి విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా చూడాలని సూచించారు అలాగే విద్యుత్ సిబ్బందికి పనిముట్లను ఎర్త్ డిశ్చార్జ్ రాడ్లను, హెల్మెట్లు అందజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్లు , లైన్మెన్లు, అసిస్టెంట్ లైన్మెన్లు, సిబ్బంది తోపాటు తదితరులుపాల్గొన్నారు



## గ్రామాలలో మంచి నీటి సమస్యలు ఏర్పడకుండా చర్యలు చేపట్టాలి

### -మండల డిప్యూటీ తహసీల్దార్ కి వినతిపత్రం




మోత్కూర్ 20మార్చ్ (క్రాంతి న్యూస్)గ్రామాల్లో పేరుకుపోతున్న ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సీపీఎం పార్టీ మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్ కోరారు. సీపీఎం పోరుయాత్రలో భాగంగా గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో మండల డిప్యూటీ తహసీల్దార్ ఉపేందర్‌కు ప్రజా సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎండాకాలం ప్రారంభమైన నేపథ్యంలో గ్రామాల్లో మంచినీటి కొరత ఏర్పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే, ఎర్రగుంటలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ స్థానిక ప్రజలకు ఇబ్బందికరంగా మారిందని, దాన్ని ఇతరచోటికి మార్చాలని విజ్ఞప్తి చేశారు. దాదాపు రెండు లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన స్మశానవాటిక ప్రజలకు ఉపయోగపడే విధంగా పునరుద్ధరించాలని సూచించారు.

గ్రామంలోని చెరువు కత్వకు, కాల్వలకు మరమ్మత్తులు చేపట్టడంతో పాటు కొత్త గ్రామ పంచాయతీ వద్ద ఫిల్టర్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం శాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, సహాయ కార్యదర్శి కొంపల్లి గంగయ్య, వెండి యాదగిరి, కేశమైన శ్రీరాములు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లతో ప్రతి పేద కుటుంబానికి ఆశ్రయం

### -తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్



మోత్కూర్ 20మార్చ్ (క్రాంతి న్యూస్) : అర్హులందరికీ గృహాలు అందించి, తెలంగాణ అభివృద్ధికి బాట వేస్తున్నామని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. గురువారం మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావుతో కలసి, ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి కుటుంబం సొంత గృహంలో నివసించాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ద్వారా వేలాది మంది పేదలకు ఇండ్లు మంజూరు చేయబోతున్నామని తెలిపారు. ఇది కేవలం గృహ నిర్మాణమే కాదు, వారి భవిష్యత్తుకు భరోసా, అని అన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ చేరేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్లతో పాటు ఇతర సంక్షేమ కార్యక్రమాలను కూడా అమలు చేయడం జరుగుతోందని పేర్కొన్నారు. అర్హత వున్న కుటుంబానికి ఇండ్లు మంజూరు చేసి, తెలంగాణ అభివృద్ధిని కొత్త దిశలో తీసుకెళ్లేలా ప్రభుత్వం కృషి చేస్తుందని, ఎమ్మెల్యే మందుల సామెల్, కలెక్టర్ హనుమంతరావు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఇందిరమ్మ ఇండ్లు పథకంపై హర్షం వ్యక్తం చేశారు.

## బీసీబిల్లుకు మద్దతుగా హస్తినలో సంబరాలు



హైదరాబాద్, 20 మార్చి (టీజీ 24): తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బిసి బిల్లును స్వాగతిస్తూ హస్తినలో సంబరాలు జరిగాయి. రాజ్యసభ సభ్యుడు మందడి అనీల్ కుమార్ యాదవ్ ఆద్వర్యంలో గురువారం పార్లమెంట్ హౌస్ వద్ద డప్పులు వాయిస్తూ మిఠాయిలు పంచి బిసి బిల్లుకు మద్దతుగా నినదించారు. అనంతరం ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డిలతో కలిసి అనీల్ కుమార్ యాదవ్ మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీకి అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో కుల గణన చేసి జనాభా ప్రాతిపదికన బలహీన వర్గాలకు 42 శాతం వాటా ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానం చేసిందన్నారు. బలహీన వర్గాల సంక్షేమం, రాజ్యాధికారంలో సరైన ప్రాతినిధ్యం కల్పించేందుకు కాంగ్రెస్ చిత్తశుద్ధితో కృషీ చేస్తుందని, ఇందుకు బిసి బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించడమే నిదర్శనమని చెప్పారు. పార్లమెంట్ లో బిసి బిల్లుకు చట్టబద్ధత కల్పించేందుకు కృషీ చేస్తామని, అన్నీ పార్టీలు సహకరించాలని కోరారు. కాగా దేశవ్యాప్తంగా జన గణనలో భాగంగా కుల గణన చేయాలనీ బిజేపి ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు సూచించారు.

# బీసీ, ఎస్సీ వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వ చారిత్రక న్యాయం!!!

### మోత్కూర్‌లో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

మోత్కూర్ 20మార్చ్ ( క్రాంతి న్యూస్)తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42% రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తూ అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించిన నేపథ్యంలో మోత్కూర్ మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ ఆధ్వర్యంలో మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అలాగే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వంగాల సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పేదలు, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. బీసీలకు 42% రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ అమలు చేయడం సామాజిక న్యాయానికి గొప్ప నిదర్శనం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ఈ చారిత్రక తీర్మానం అమలు కావడం గర్వకారణం. ఈ విజయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి, గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించడం ద్వారా సామాజిక న్యాయం జరుగుతుందన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేయడం వలన ఎస్సీ వర్గానికి న్యాయం జరుగుతుందన్నారు. అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేయించడం చారిత్రక ఘట్టంఅని అభివర్ణించారు. ఈ చర్యల ద్వారా వెనుకబడిన వర్గాలకు న్యాయం జరుగుతుందని. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ నూనేమంతల విమల వెంకటేశ్వర్లు గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు అబిశెట్టి అవిలిమల్లు, సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ తండా సత్తయ్య, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జయశ్రీ, టౌన్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు అన్నెపు పద్మ,మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు జినుకల కనకయ్య, బుష్పాక రమేష్, మాజీ కో ఆప్షన్ మెంబర్ ఘనగాని నరసయ్య గౌడ్, మార్కెట్ డైరెక్టర్ సమిరుద్దీన్, టౌన్ కాంగ్రెస్ నాయకులు కారుపోతుల వెంకన్న గౌడ్, కేమెడీ సైదులు, మండల ఉపాధ్యక్షుడు పామునుగుల్ల రవి, దేవరపల్లి రంగారెడ్డి, మెంట నగేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎర్రసానిపల్లి సందీప్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు కోనతం నరేందర్ రెడ్డి, ఘనగాని అనిల్, చింతల విజయభాస్కర్ రెడ్డి, గొలుసుల దుర్గయ్య, గొలుసుల అవిలయ్య, ఆలకుంట్ల రాజు, ఎం డి జానీ,గంజి మంగమ్మ, తీగల వినోద్, ప్రవీణ్, జంగా నాగయ్య,కప్పే వెంకటేష్, దయ్యాల అవిలి మల్లు,జిట్టా నరేష్, నిమ్మల రమేష్, అన్నెపు మల్లేష్,బుషిపాక నరేష్,వంగరి రాములు, ఎండి.మునిర్, జిట్టా అంజయ్య,నల్ల రామనర్సయ్య,పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ కవిత పోరాటంతోనే రెండు వేరువేరు బిల్లులు పెట్టిన ప్రభుత్వం

### -తెలంగాణ జాగృతి యూత్ కో కన్వీనర్ సకినాల వివేక్ పటేల్



మోత్కూర్ 20మార్చి(క్రాంతి న్యూస్)తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పోరాట ఫలితంగానే బీసీలకు రాజకీయ, విద్య, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు పెంచడానికి రెండు వేరువేరు బిల్లులను పెట్టిందని తెలంగాణ జాగృతి జిల్లా యూత్ కో కన్వీనర్ సకినాల వివేక్ పటేల్ ఒక ప్రకటనలో తెలిపారు. బీసీల కోసం ఎమ్మెల్సీ కవిత చేసిన ఉద్యమానికి ప్రభుత్వం తలొగ్గిందని, అందుకు ఎమ్మెల్సీ కవితకు ధన్యవాదాలు తెలియజేశారు. ఇది తెలంగాణ జాగృతి సాధించిన మరో భారీ విజయంగా అభివర్ణించారు. సుదీర్ఘకాలంగా ఈ దేశంలో అన్ని రకాల అన్యాయాలకు గురైన బీసీ సోదరులకు రిజర్వేషన్ల కోసం విద్యా, ఉపాధి, రాజకీయ రిజర్వేషన్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం రెండు వేర్వేరు బిల్లులను ప్రవేశ పెట్టడం స్వాగతిస్తున్నామని తెలిపారు. విద్యా ఉపాధి రాజకీయ రిజర్వేషన్లకు కలిపి ఒకే బిల్లు పెడితే బీసీలకు అన్యాయం జరుగుతుంది అని ముందే గుర్తించి వేరువేరు బిల్లులు పెట్టాల్సిందే అని డిమాండ్ చేసినది కేవలం జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత మాత్రమే అని గుర్తు చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం రెండు వేరువేరు బిల్లులు పెట్టడం ఎమ్మెల్సీ కవిత సాధించిన విజయమని అన్నారు. తెలంగాణ జాగృతి చేసిన సుదీర్ఘ పోరాటంతోనే ఇది సాధ్యమైందని తెలిపారు. బిల్లు ప్రవేశపెట్టి చేతులు దులుపుకోకుండా కేంద్రం మీద ఒత్తిడి తెచ్చి రిజర్వేషన్లు సంపూర్ణంగా అమలయ్యే వరకు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని ఆయన పేర్కొన్నారు. రిజర్వేషన్లు సంపూర్ణంగా అమలయ్యే వరకు బిసి సోదరుల పక్షాన జాగృతి ఉద్యమం కొనసాగుతుందని తెలంగాణ జాగృతి యూత్ కో కన్వీనర్ సకినాల వివేక్ పటేల్ ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

## ఆకేరు వాగులో ఇసుక లభ్యత పరీక్షలు

నర్సింహులపేట,20మార్చ్(క్రాంతిన్యూస్: తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇసుకను ఉచితంగా సరఫరా చేయాలనే దృఢ సంకల్పంతో ఉన్న విషయం పాఠకులకు విధితమే, దానిలో భాగంగా అకేరు వాగులోని ఇసుక లభ్యతపై పరీక్షలు నిర్వహించేందుకు, మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం రోజున నర్సింహులపేట మండల పరిధిలోని అకేరు వాగు పరివాహక ప్రాంతాలైన, కొమ్ములవంచ, జయపురం, కౌసల్యదేవిపల్లి, రామన్నగూడెం, బొడ్డి తండా మొదలగు ప్రాంతాలలో వెంకటరమణ,భూగర్భ ఖనిజ వనరుల( మైనింగ్) ఏ.డి, సురేష్ భూగర్భజల ఏ.డి, నీటిపారుదల శాఖ డి.ఈ.ఈ, రాజ్ కుమార్, తహశీల్దార్ నాగరాజు ఇసుకలభ్యత పరీక్షలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది, మండల గిర్దవర్ అఖిల్, మండల సర్వేయర్ నిత్య, వీఆర్ఏ కొమ్మినేని కృష్ణమూర్తి, తదితరులుపాల్గొన్నారు

## జుక్కల్: కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశంలో పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు



కామరెడ్డి డిస్టిక్ బ్యూరో,20 మార్చి (క్రాంతిన్యూస్): కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం జుక్కల్ మండలంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పెద్ద ఎత్తున ప్రజలోకి తీసుకెళ్లాలని నాయకులకు సూచించారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజల అభూయ్యన్నాతికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

## ప్రశ్నించే గొంతుక హరీష్ రావు ను అణిచివేయలని చూసిన సీఎం రేవంత్ రెడ్డి కి ప్రభుత్వానికి హైకోర్టు తీర్పు చెంపపెట్టు లాంటిది !

### జిల్లా మాజీ జడ్పి కో ఆప్షన్ సభ్యులు మన్సూర్ బాయ్!!



శివంపేట్,20 మార్చి (క్రాంతిన్యూస్): శివంపేట మండల కేంద్రంలో జిల్లా మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్ భాయ్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా మాజీ జడ్పి కోఆప్షన్ సభ్యులు మన్సూర్ భాయ్ మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుక హరీష్ రావు ను అణిచివేయాలని చూసిన సీఎం రేవంత్ రెడ్డికి ప్రభుత్వానికి హైకోర్టు తీర్పు చెంప పెట్టు లాంటిది అని అన్నారు.ప్రజల కొరకు నిరంతరం పోరాడే నాయకుడిని అణిచివేయలనే కపట బుద్ధి ఇక కట్టి పెట్టు హరీష్ రావుది చిట్టచివరి బొటన వేలు వెంట్రుక కూడా పీకాలేరు అని ఇప్పటికైనా తెలుసుకుంటే బాగుంటది అని రేవంత్ రెడ్డి కి కంటిలో నులుసు లా మారి ప్రతిరోజూ ప్రభుత్వాన్ని అడిగి కడుగుతున్న హరీష్ రావు పై ఈ ప్రభుత్వం సీఎం అక్రమంగా పెట్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు అనేది బోగస్ అని హైకోర్టు తీర్పుతో తేటతెల్లం అయ్యింది అని అన్నారు.ఉద్యమకారుడు ప్రజా నాయకుడు హరీష్ రావు ను ఎంత అణిచివేయాలని చూస్తే, ఆయన అంత ఎత్తుకు ఎదుగుతారు తప్ప, ప్రజల కోసం పోరాటం చేయడంలో రాజీ పడరు. మీ పిట్ట బెదిరింపులకు, అక్రమ కేసుకు అస్సలు భయపడరు.హరీష్ రావు మీకు ప్రజాక్షేత్రంలో గోరి కట్టుడు ఖాయం అని జిల్లా మాజీ జడ్పి కో ఆప్షన్ సభ్యులు మన్సూర్ భాయ్ అన్నారు.

## మన అగ్రిటెక్ ను సందర్శించిన కలెక్టర్



వరంగల్,20 మార్చి (క్రాంతిన్యూస్):వరంగల్ ఏనుమాముల మార్కెట్ లో ఆధునిక వ్యవసాయ పరికరాలతో నెలకొల్పబడిన మన అగ్రిటెక్ సంస్థను నేడు వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద సందర్శించారు. మన అగ్రిటెక్ లో నూతనంగా ఏర్పాటు చేసిన డ్రోన్ స్ప్రేయర్ ను కలెక్టర్ సత్య శారద,ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యి డ్రోన్ మేళా కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మన అగ్రిటెక్ లో ఏర్పాటు చేసిన ఒక్కో స్టాల్స్ ను కలెక్టర్ వీక్షించారు ఈ సందర్భంగా సంస్థ అధినేత పాషికంటి రమేష్ స్టాల్స్ లో ఏర్పాటు చేసిన ఆధునిక పరికరాలను కలెక్టర్ కు వివరించారు.నూతనంగా ఆవిష్కరించిన డ్రోన్ ప్రత్యేకతలను వివరిస్తూ ఆధునిక వ్యవసాయంలో రైతులకు మన అగ్రిటెక్ ద్వారా గత 8 సంవత్సరాలుగా అందిస్తున్న సేవలను ఛాయాచిత్రాల ద్వారా కలెక్టర్ కు వివరించారు.మునుముందు తాము అందిస్తున్న ఆధునిక వ్యవసాయ పరికరాలకు రైతులకు కావాల్సిన సబ్సిడీ కల్పించి తొడ్పాటునందిచాలని మన అగ్రిటెక్ అధినేత పాషికంటి రమేష్ కలెక్టర్ ను కోరారు.ఈ సందర్భంగా మన అగ్రిటెక్ అందిస్తున్న సేవలను కలెక్టర్ అభినందించారు రైతులకు కావాల్సిన సబ్సిడీ విషయంలో కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.

ఈ కార్యక్రమంలో ఏనుమాముల మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి,ఛాంబర్ ఆఫ్ కామర్స్ పెద్దలు,మార్కెట్ ప్రతినిధులు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో అన్ని పాఠశాలలో నిర్వహించిన.... శ్రీరామానుజ ఫౌండేషన్ ప్రతిభ పోటీలో గెలుపొందిన విద్యార్థులు 1500.... హైదరాబాద్ రవీంద్ర భారతి లో షీల్డ్ ప్రధానోత్సవం...




కమలాపూర్,20 మార్చి (క్రాంతిన్యూస్): హైదరాబాద్ రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన శ్రీరామానుజ ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ అమరేష్ ఆధ్వర్యంలో, తెలంగాణ రాష్ట్రంలో అన్ని పాఠశాలలో నిర్వహించిన ప్రతిభ పోటీలలో గెలుపొందిన 1500 మంది విద్యార్థులకు షీల్డ్ ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తవుటం ఝాన్సీరాణి రవీందర్... ఈ సందర్భంగా రవీంద్రభారతిలో ఝాన్సీ రవీందర్ ను నిర్వాహకులు సన్మానించినారు ఇట్టి కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల ఇన్కమ్ టాక్స్ కమిషనర్ జీవన్ లాల్, ఎస్ వి ఎస్ కళాశాలల అధినేత ఎర్రబెల్లి తిరుమల రావు, పోపా రాష్ట్ర అధ్యక్షులు శామంతుల శ్రీనివాస్, కాకతీయ యూనివర్సిటీ పాలకమండలి సభ్యులు చిర్ర రాజు, స్వరాజ్ న్యూస్ సీఈవో పులికంటి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు...

## పెద్దమ్మ తల్లి గుడి ఈవో కి గంధం నరసింహారావు వినతి



పాల్వంచ,20 మార్చి (క్రాంతిన్యూస్): పాల్వంచ మండలం పెద్దమ్మతల్లి గుడి ధర్మకర్తల మండలిలో కేశవాపురం, జగన్నాథపురం గ్రామస్తులకు ప్రాధాన్యత కల్పించాలని కేశవాపురం కు చెందినా గంధం నరసింహారావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆలయ ఈవో రజనీ కుమారికి నాయకులు కొండం వెంకన్న గౌడ్, గంధం నరసింహారావు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా గంధం నరసింహారావు మాట్లాడుతూ శ్రీ కనకదుర్గ దేవస్థానం అభివృద్ధిలో గ్రామస్థుల సేవలు కీలకమని, దాదాపు 60 ఏళ్లుగా ఆలయ నిర్మాణం నుంచి వివిధ అభివృద్ధి కార్యక్రమాల వరకూ గ్రామ ప్రజలు విశేషంగా సహకరిస్తున్నారని గుర్తు చేశారు. అయితే, ఇటీవల ఏర్పాటు చేసిన ధర్మకర్తల మండలిలో స్థానికులకు ప్రాధాన్యత లేకపోవడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు.

గ్రామస్తులను విస్మరిస్తూ, ఆలయ అభివృద్ధితో సంబంధం లేని వ్యక్తులను కమిటీలోకి చేర్చడాన్ని ఖండించారు. ఇరు గ్రామస్తులకు కమిటి లో 50 శాతం ప్రాధాన్యత కల్పించాలని, లేనిపక్షంలో న్యాయం కోసం భవిషత్తులో ఎలాంటి పోరాటానికైనా సిద్ధం అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రవి గౌడ్, రమేష్ నాయక్, గంధం సతీష్, బానోత్ కుమార్, బ్రహ్మచారి, నాగేశ్వరరావు, లింగయ్య, ఉదయ్, సత్యనారాయణ, నవీన్, భాస్కర్, నరేష్, మహేష్, రాకేష్, రాము, నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

## "సంపూర్ణ సురక్ష కేంద్రం" అధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు




గార్ల,మార్చి 20 (క్రాంతిన్యూస్):- గార్ల మండల కేంద్రంలో మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎస్ఎస్సి మేనేజర్ రమేష్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా డి యం హెచ్ ఓ డా.మురళీధర్ పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని అన్నారు.విపరీతంగా పెరుగుతున్న ఎండలకు ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని అన్నారు.ఉదయాన్నే పనులు ముగించుకుని ఇంటికి వచ్చేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ప్రభుత్వ వైద్య అధికారి డాక్టర్.రాజ్ కుమార్ జాదవ్ మాట్లాడుతూ సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవం ఆరోగ్యకరం, సురక్షితం అన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని గర్భిణీ స్త్రీలు జాగ్రత్తలు పాటించాలన్నారు.ఎవరికైనా వడదెబ్బ తగిలితే వెంటనే స్థానిక వైద్య సిబ్బందిని, వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవాలన్నారు.దాదాపు 184 మందిని ఓపి చూడడం జరిగిందని, ఇందులో అందరికీ జనరల్ చెకప్ తో పాటు బీపీ షుగర్, చెవి,ముక్కు గొంతు, స్త్రీ వైద్య నిపుణులచే స్త్రీలను కూడా పరీక్షలు చేయడం జరిగిందని అన్నారు.అదేవిధంగా రెండు వారాల నుంచి దగ్గు ఉన్న వాళ్ళందరికీ,క్షయ వ్యాధికి సంబంధించిన తెమ్మడ పరీక్ష తీసుకోవడం జరిగిందని అన్నారు. హెచ్ఐవి /ఎయిడ్స్, సుఖ లైంగిక వ్యాధుల పై అవగాహన కల్పించడం జరిగింది. హెల్త్ క్యాంప్ పై మండల వ్యాప్తంగా విస్తృత ప్రచారం గావించినట్లయితే మెగా హెల్త్ క్యాంప్ కు ఆదరణ ఎక్కువగా ఉండేదని ౯జలు మనో గతాన్ని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శివకుమార్,డాక్టర్.అవినాష్,డాక్టర్.శ్రీలక్ష్మి,డాక్టర్.శివ,డాక్టర్.అరుణ్,సక్కు భాయ్,జయరాం,ఇస్మాయిల్, వెంకటేశ్వర రావు, నందిని, అనిత, సుమతి, రజిత,సునిత నవ్య,పార్వతి, లలితరెడ్డి, పద్మా, జయ, సుకన్య, స్వప్న, ఆశ వర్కలు ల్యాబ్ టెక్నీషియన్ లు, ఫార్మాసిస్ట్ లు,పంచాయతీ కార్యదర్శి కిషన్ నాయక్, సంపూర్ణ సురక్ష కేంద్రం అవుట్ రీచ్ వర్కర్ మానస, ఆశ వర్కర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి శాసనసభ్యులు మాజీ గడ్డం వినోద్ ను కలిసి సమస్యలపై.. మంజూరైన నిధులపై మాట్లాడిన ఏబీవీఎస్ కార్యదర్శి జన్ను ప్రవీణ్....



బెల్లంపల్లి ,20 మార్చి (క్రాంతిన్యూస్):బెల్లంపల్లి శాసన సభ్యులు మాజి మంత్రి గడ్డం వినోద్ ని హైదరాబాద్ లోని వారి స్వర్గీయ అంబేద్కర్ లా కాలేజీ లో గురువారం మధ్యాహ్నం 3 గంటలకు కలసి బెల్లంపల్లి నియోజకవర్గం లోని సమస్య ల పై 34 వార్డ్ లో నిధులు మంజూరు పై మాట్లాడం జరిగింది అని శ్రీ గడ్డం వినోద్ కి తెలంగాణ లో త్వరలో మంత్రి వర్గవిస్తరణ లో మంత్రి పదవి రావాలి అని భగవంతుడు ను ప్రార్ధన చేస్తూ బెల్లంపల్లి నియోజకవర్గం లో సమస్య ల పై ఎప్పుడు స్పందించే శాసన సభ్యులు కీ కృతజ్ఞతలు వ్యక్తం చేసిన బెల్లంపల్లి శాసన సభ్యులు మాజి మంత్రి శ్రీ గడ్డం వినోద్ సార్ అనుచరుడు కొలిపాక శ్రీనివాస్ మరియు అఖిల భారత పద్మశాలి సొసైటీ విద్యావంతుల వేదిక మేడ్చల్ జిల్లా కార్యదర్శి శ్రీ జన్ను ప్రవీణ్...

## తెలంగాణ రాష్ట్ర చరిత్రలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ సహెూపేతమైన నిర్ణయం తీసుకుంది.... విద్యా, ఉద్యోగ, రాజకీయ...





కమలాపూర్ ,20 మార్చి (క్రాంతిన్యూస్):తెలంగాణ రాష్ట్ర చరిత్రలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని విద్య , ఉద్యోగ, రాజకీయ రంగాలలో వెనుకబడిన తరగతులకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును మరియు ఎస్సీ వర్గీకరణ బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టి ఆమోదించిన సందర్భంగా టిపిసిసి అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని ,బీసీ సంక్షేమ శాఖ మాత్యులు



పొన్నం ప్రభాకర్ గౌడ్ ని, బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ ని శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపిన కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్... ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెలంగాణ రాష్ట్రంలోని బీసీ మరియు ఎస్సీ సామాజిక వర్గం రుణపడి ఉంటుందని కాంగ్రెస్ పార్టీ అంటే బడుగు బలహీన వర్గాల పార్టీ అని ఈ బిల్లుతో నిరూపించినారని తెలిపినారు...

## వాస్తవిక బడ్జెట్ అందరికీ సంతృప్తి నిచ్చిన బడ్జెట్ -ఏఎంసి చెర్మన్ ఎన్ వెంకటయ్య




వరంగల్,20 మార్చి (క్రాంతిన్యూస్):రాష్ట్ర బడ్జెట్2025-26 ప్రవేశపెట్టింది రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం వచ్చిన తర్వాత పూర్తి బడ్జెట్ ను బుధవారం అసెంబ్లీ లో ప్రవేశ పెట్టారు అయితే గురువారం వర్ధన్నపేట నియోజక వర్గ మండల కేంద్రము లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏద్దు సత్యం,వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,మాజీ జెడ్పీటీసీ& కొత్తపల్లి మాజీ సర్పంచ్ కమ్మగొని ప్రభాకర్ గౌడ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పోషాల వెంకన్న గౌడ్ లు విలేఖర్లతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆర్థికంగా అస్తవ్యస్తంగా ఉన్న వాటిని అన్నిటిని అధిగమించే ప్రయత్నం చేస్తూనే మూడు లక్షల నాలుగు వేల తొమ్మిది వందల 65 కోట్ల ప్రణాళికతో

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అలాగే డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క అభివృద్ధి సంక్షేమాన్ని కాంక్షిస్తూ తీసుకొచ్చినటువంటి బడ్జెట్ మహిళలకు విద్యార్థులకు నిరుద్యోగులకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు స్కూలు విశ్వవిద్యాలయాలు రైతన్నలకు ఇటు విద్యుత్తు నీటిపారుదల శాఖ వైద్యం పౌరసర రోడ్లు భవనాలు ఒకటి కాదు అన్ని వర్గాలు అన్ని వ్యవస్థలను దృష్టిలో పెట్టుకొని ప్రవేశపెట్టిన బడ్జెట్ అందరికీ సంతృప్తినిచ్చింది ఆమోదయోగ్యంగా ఉన్నదని తెలిపారు

## మెట్రో రైళ్లపై ఆ ప్రకటనలు తీసేయండి: ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి



ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ ప్రకటనలపై మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి స్పందించారు. కొన్ని మెట్రో రైళ్లపై బెట్టింగ్ యాప్స్‌కు సంబంధించిన వాణిజ్య ప్రకటనలు ఉన్నాయన్న అంశం తన దృష్టికి వచ్చిందన్నారు. ఆ ప్రకటనలు తక్షణమే తొలగించాలని ఎల్‌అండ్‌టీ, సంబంధిత అడ్వర్టైజ్‌మెంట్ ఏజెన్సీలను ఆదేశించామని పేర్కొన్నారు. గురువారం రాత్రికే అలాంటి ప్రకటనలను పూర్తిగా తీసేయాలని ఆదేశించామని మెట్రో ఎండీ తెలిపారు.

# పదవ తరగతి పరీక్షలు ప్రతి విద్యార్థి జీవితానికి ఒక మైలురాయి..

## పదవ తరగతి విద్యార్థులందరికీ ఆల్ ది బెస్ట్ - జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




భద్రాద్రి కొత్తగూడెం ,20 మార్చి (క్రాంతిన్యూస్): నేటి నుండి ప్రారంభమయ్యే 10వ తరగతి పరీక్షలు రాయబోతున్న ప్రతి విద్యార్థికి హృదయపూర్వక శుభాకాంక్షలు అని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంతో ప్రాధాన్యతను గల పదవ తరగతి పరీక్షలు నేటి నుండి ప్రారంభమై ఏప్రిల్ 4 వరకు ఉదయం 9 గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని కలెక్టర్ తెలిపారు. పది పరీక్షలు ప్రతి విద్యార్థి జీవితానికి మైలురాయి అని, ఈ మైలురాయిని అధిగమించడానికి మీరు ఎంత దృఢంగా నిలబడతారో తదుపరి మీ ఉజ్వల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు ఈ పరీక్షల సమయంలో ధైర్యంతో, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయడం ద్వారా విజయం సాధించగలరని ఆయన తెలిపారు. పరీక్షల్లో విజయానికి ప్రణాళిక బద్ధంగా చదివి, సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. పరీక్షలు అంటే భయపడకుండా అన్ని ప్రశ్నలకు మంచిగా స్పష్టంగా సమాధానాలు రాయాలని సూచించారు. మానసిక ఒత్తిడిని అధిగమించి, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన తెలిపారు.జిల్లాలో 73 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా 12,282 మంది పరీక్షలకు హాజరుకానున్నారు. పరీక్షల నిర్వహణకు 73 మం ది చీఫ్ సూపరింటెండెంట్లు, ఐదుగురు ఫ్లయింగ్ స్క్వాడ్లు, ఏడుగురు రూట్ అధికారులు. 73 మంది డిపార్టుమెంటల్ అధికారులు, 26 మంది సెంటర్ కస్టోడియన్లు, 73 మంది సిట్టింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేశారు. ప్రశ్నపత్రాల రవాణా, పరీక్ష అనంతరం సమాధానపత్రాల బండిళ్లను పోస్టాఫీసులకు చేరవేసేందుకు పోలీసు బందోబస్తు, పరీక్ష కేంద్రాల వద్ద సిసి కెమెరాలు, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, మాల్ ప్రాక్టీస్ ను నిరోధించేందుకు సమీపంలోని జిరాక్స్ కేంద్రాలు మూసి వేసే విధంగా తగిన చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులందరూ పరీక్షా కేంద్రాల వద్దకు సకాలంలో చేరుకునేలా అవసరమైన మార్గాల్లో బస్ సర్వీస్ లు నడిపేలా ఆర్టీసీ అధికారులు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాయడానికి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేసినట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థులందరూ 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా రాయాలని తద్వారా నూరు శాతం ఫలితాలు సాధించి రాష్ట్రంలో ఉత్తీర్ణత శాతంలో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

# పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

## కొత్తగూడెం ఎంఈఓ డాక్టర్ ప్రభు దయాల్




భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ,20 మార్చి (క్రాంతిన్యూస్): కొత్తగూడెం మండలంలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షల సెంటర్లలో ఏర్పాటు పూర్తయినట్లు ఎంఈఓ డాక్టర్ ప్రభు దయాల్ తెలిపారు. చీఫ్ సూపర్ ఇంటెండెంట్ లు డిపార్ట్మెంట్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, పరీక్ష నిర్వాహణ-విధానాల గూర్చి నియమాలను స్పష్టం చేశారు. కాన్ఫిడెన్షియల్ మెటీరియల్ విషయంలో బహు జాగ్రత్త వహించాలని సూచించారు. ఎవరు సెల్ ఫోన్లు ఉపయోగించకూడదని, పరీక్ష విధులకు సంబంధం లేని ఎవరినైనా కేంద్రంలోనికి అనుమతించవద్దని సూచించారు. ఎలాంటి మాల్ ప్రాక్టీస్ లకు తావు ఇవ్వకుండా విద్యార్థులు తమ తమ సామర్థ్యాల మేరకు ప్రశాంతంగా పరీక్షలు రాసే వాతావరణాన్ని కల్పించాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సకల పరీక్షల సిబ్బందిని కోరారు. మండల పరిధిలో 1200 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. అందరూ ధైర్యంతో, నిబ్బరంగా, నిజాయితీగా పరీక్షలను రాయాలని కోరారు.



హనుమకొండ,20 మార్చి (క్రాంతిన్యూస్):హనుమకొండ జిల్లా ఏకశిలా పార్కు దగ్గర తెలంగాణ ప్రజల భూమి కోసం, భుక్తి కోసం ఆనాడు నిజాం సర్కార్ కి గుణపాఠం చెప్పి నిజాం సర్కార్ ని ఊరికించి కొట్టిన యోధుడు జాటోత్ ఠాను నాయక్ 76 వ వర్ధంతి సందర్భంగా ఎస్టి అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు వాలు నాయక్ కంపెనీ సెక్రటరీ శ్రీరామ్ నాయక్ మరియు వైస్ ప్రెసిడెంట్ తారా చంద్ నాయక్ పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది

# బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్న టాప్ సెలబ్రిటీలపై కేసు నమోదు



| S.No | Name / User Name of Individuals | Betting/Gambling apps/websites they are promoting | User ID / Platforms on which they are promoting |
|---|---|---|---|
| Celebrity Actors/Actresses | | | |
| 1. | Rana Daggubati | Jungleerummy.com | Through pop-up ads. |
| 2. | Prakash Raj | Jungleerummy.com | Through pop-up ads. |
| 3. | Vijay Devarakonda | A23 | Through pop-up ads |
| 4. | Manchu Lakshmi | www.yolo247.com | Through pop-up ads. |
| 5. | Praneetha | www fairplay live | Through pop-up ads |
| 6. | Nidhi Agarwal | JeetWin | Through pop-up ads |
| Social Media Influencers | | | |
| 7. | Ananya Nagella | Vlbook.co | Through pop-up ads. |
| 8. | Siri Hanumanthu | Taj77 | Through pop-up ads. |
| 9. | Sreemukhi | Vvbbok.co | Through pop-up ads. |
| 10. | Varshini Sounderajan | Dhanibook365 | Through pop-up ads. |
| 11. | Vasanthi Krishnan | www.mama247.co | Through pop-up ads. |
| 12. | Shoba Shetty | www.telugu365.in | Through pop-up ads. |
| 13. | Amrutha Chowdary | www.yes365 | Through pop-up ads. |
| 14. | Nayani Pavani | vvbook.co | Through pop-up ads. |
| 15. | Neha Pathan | Vlbook.co | Through pop-up ads |
| 16. | Pandu | okwin | Through pop-up ads |
| 17. | Padhmavathi | Jai365.com | Through pop-up ads. |
| 18. | Imran Khan | Jet X & Pari match | @imrankhan3237 Through pop-up ads. |
| 19. | Vishnu Priya | www.Taj777book.com | Through pop-up ads. |
| 20. | Harsha Sai | Pari Match | @harshasai_ Through pop-up ads. |
| 21. | Bayya Sunny Yadav | Multiple Apps | @bayyasunnyyadav Through pop-up ads. |
| 22. | Shyamala | Andhra365 | Andhra 365 app/website & Directly Through Promotional Videos & Through pop-up ads. |
| 23. | Tastyteja | Multiple Apps | @tastyteja & Directly Through Promotional Videos & Through pop-up ads. |
| 24. | Rithu_Chowdhary | Multiple Apps | @rithu_chowdhary & Directly Through Promotional Videos & Through pop-up ads |
| 25. | Bandaru Sheshayani Supritha | Multiple Apps | @supritha_9 & Directly Through Promotional Videos & Through pop-up ads. |

శేరిలింగంపల్లి,20 మార్చి ( క్రాంతిన్యూస్) : బెట్టింగ్ రాయుళ్ళ దుమ్ము దులుపుతున్న తెలంగాణ పోలీసులు. గత కొద్ది కాలంగా ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ బెట్టింగ్ యాప్స్ పై వరుస పోస్టులు చేస్తూ..బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్న సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ల పై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఇప్పటికే , ఇమ్రాన్, భయ్యా సందీప్, హర్ష సాయి పై కేసులు నమోదు అయిన విషయం తెలిసిందే. అలాగే బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్న విష్ణు ప్రియ, యాంకర్ శ్యామల, రితూ చౌదరి లాంటి యాక్టర్స్ తో పాటు మరి కొంతమంది పై పంజాగుట్ట పోలీసులు ఇటీవల కేసులు నమోదు చేశారు. తాజాగా మియాపూర్ పోలీసులు మరో అడుగు ముందుకు వేశారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్న సినీ హీరోలు దగ్గుబాటి రానా, విజయ్ దేవరకొండ , మంచు లక్ష్మీ, ప్రకాష్ రాజ్, ప్రణీత, నిధి అగర్వాల్ లపై మియాపూర్ పోలీసులు బుధవారం రోజు కేసులు నమోదు చేశారు.

వారి పై ఎఫ్ఐఆర్ నెంబర్ 393/2025 కింద కేసులు నమోదు కాగా సెక్షన్లు 318 (4) 112, రెడ్ విత్ 49 బీఎన్ ఎస్ 3,3(ఏ) 4, టీఎస్ జీఏ,66-డి ఐటీఏ 2000-2008 సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు.

# కారుణ్య నియామక పత్రాలు అందజేసిన జీఎం (పర్సనల్) ఐఆర్, పిఎం అండ్ వెల్ఫేర్ కవితా నాయుడు

## నిజాయితీ, క్రమశిక్షణ, నిబద్ధత తో పని చేయాలని సూచన



భద్రాద్రి కొత్తగూడెం ,20 మార్చి (క్రాంతిన్యూస్): సింగరేణి ప్రధాన కార్యాలయ జీఎం (పర్సనల్), వెల్ఫేర్ ఛాంబర్ నందు గురువారం కార్పొరేట్ ఏరియా లోని వివిధ డిపార్ట్మెంట్స్ నందు పని చేస్తూ మెడికల్ ఇన్వ్యాలిడేట్ అయిన కార్మికుల పిల్లలకు కారుణ్య నియామకం కోసం జీఎం (పర్సనల్) ఐఆర్, పిఎం అండ్ వెల్ఫేర్ కవితా నాయుడు ఉద్యోగ నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భముగా కవితా నాయుడు మాట్లాడుతూ సింగరేణి సంస్థ సిఅండ్ఎండి ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ ఆదేశాల మేరకు కారుణ్య నియామకము లో భాగముగా గురువారం ముగ్గురికి(3) (గొల్ల అపర్ణ, చిలక శ్రీకాంత్, పి.మురళి కృష్ణ) నియామక పత్రాలు అందచేశామనితెలిపారు. సింగరేణి సంస్థలో ఉద్యోగం పొందటం చాలా అదృష్టం అని, నీతి నిజాయితీ, క్రమశిక్షణ, నిబద్ధత తో ఎల్లప్పుడు రక్షణ సూత్రాలు పాటిస్తూ, విధులకు గైర్హాజరు కాకుండా పై అధికారుల ఆదేశాలు అమలు చేస్తూ సంస్థ అభివృద్ధి కి పాటుపడాలని సూచించారు. విధ్యా అర్హతల ప్రకారం అంతర్గతముగా కూడా చాలా అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఉద్యోగ నియామక పత్రాలు అందుకున్న డిపెండెంట్లు మాట్లాడుతూ.... నియామకములో భాగముగా ఉద్యోగం పొందినందుకు సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరామ్, ఐఆర్ఎస్, డైరక్టర్ (పా) కే.వెంకటేశ్వర్లు కి మరియు ఉత్తర్వులు అందచేసిన జీఎం (పర్సనల్) ఐఆర్, పిఎం అండ్ వెల్ఫేర్ కవితా నాయుడు కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జీఎం (పర్సనల్) ఐఆర్, పిఎం అండ్ వెల్ఫేర్ కవితా నాయుడు తో పాటు ఏజీఎం (పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్టియూసి) వైస్ ప్రెసిడెంట్ పితాంబర రావు, డివై.పిఎం బి.సుశీల్ కుమార్, మేనేజ్మెంట్ ట్రైనీ(పర్సనల్) కే.ఉదయ్ కుమార్, వెల్ఫేర్ పిఏ కే.వరప్రసాద్, సీనియర్ అసిస్టంట్ శ్యామ్ కిరణ్, సింధు శ్రీ పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం సింగరేణి ప్రైవేటీకరణ నిర్ణయాన్ని విరమించుకోవాలి

**రాష్ట్ర ప్రభుత్వం నుండి సింగరేణికి రావాల్సిన 35 వేల కోట్లు వెంటనే విడుదల చేయాలి.**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిపిఐ జిల్లా కౌన్సిల్ మెంబర్ ఫహీమ్ దాదా**



భద్రాద్రి కొత్తగూడెం ,20 మార్చి (క్రాంతిన్యూస్): ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు కార్మికుల సమస్యలపై రిలే నిరాహార దీక్ష చేస్తున్న శిబిరానికి అఖిల భారత విద్యార్థి సమైక్య పూర్తి మద్దతు సంఘీభావం తెలపడం జరిగినది అని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫహీమ్ దాదా తెలియ చేశారు . అనంతరం మాట్లాడుతూ పివి ఓసి మరియు జివిఆర్ ఓసి 3 ప్రైవేటీకన్నా చేయాలనుకునే ఆలోచన కేంద్ర ప్రభుత్వం ఉంది సరైనది కాదని కార్మికుల కోసం కాకుండా కార్పొరేట్ బడా బాబుల కోసం కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తుందని కార్మికుల హక్కులను కాలరాయాలని కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న పద్ధతిని కార్మిక లోకం ఒకటై ఉద్యమించాలని, అదేవిధంగా సీఎంఓ మరియు సిఎస్ఓ పోస్టులను అవుట్సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేయాలనుకోవడనీ విరమించుకోవాలని ఆయన కోరారు ప్రజల పాలన అంటూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రావడానికి కార్మికులు కూడా ముఖ్యపాత్ర వహించారని వారికి రావాల్సిన 30 5 వేల కోట్లు సింగరేణికి తక్షణమే విడుదల చేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని కార్మికుల సమస్యలపై ఏఐటీయూసీ చేసే ప్రతి పోరాటంలోనూ కూడా అఖిల భారత విద్యార్థి సమైక్య పాలుపంచుకొని సమస్య పరిష్కారం దిశగా ఉద్యమించడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు, శిబిరాన్ని సందర్శించిన వారిలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఖయ్యూం, రసూల్ రణధీర్, వినయ్, అజిత్, సృజన్, తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు,అమరుడు జాటోత్ టాను నాయక్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ప్రతిష్టించాలి : మాజీ ఎంపీ సీతారాం నాయక్



తెలంగాణ విముక్తి కోసం జరిగిన పోరాటంలో జనగామ కేంద్రంగా ధర్మాపురం మొండ్రాయి దేవరుప్పుల మాదాపురం పాలకుర్తి రామవరం ప్రజల్ని ఏకం చేసి సాయుధ పోరాటం నడిపిన గిరిజన లంబాడి ముద్దుబిడ్డ జాటోత్ తాను నాయక్ 1950, మార్చి 20 న దేశ్ముఖ్ గుండాలతో జరిగిన పోరాటంలో విరోచితంగా పోరాడు అమరుడయ్యాడని మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్ స్పష్టం చేశారు. నేడు టాను నాయక్ 76వ వర్ధంతిని పురస్కరించుకొని హనుమకొండ ఏకశిలా పార్క్ వద్ద ఉన్న టాను నాయక్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ పోరాట యోధుడికి దక్కాల్సిన గౌరవం దక్కడం లేదని ప్రభుత్వాలు ఎన్ని మారిన టాను నాయక్ పోరాటాన్ని వారి చరిత్రను విస్మరిస్తున్నారని, ఇతర కులాల వారు తుపాకీ గొట్టానికిని ఎదురొచ్చి ప్రాణాలు కోల్పోయిన వారు మాత్రం ఈనాడు తెలంగాణ స్వతంత్ర పోరాటయోధులుగా కీర్తింపబడుతున్నారని తమ ప్రాణాలను పణంగా పెట్టి సాయుధ పోరాటం నడిపి అనేక గ్రామాలను కాపాడిన గిరిజన ముద్దుబిడ్డ కు దక్కాల్సిన గౌరవం మాత్రము దక్కడం లేదు దీనికి ప్రధాన కారణం నాటి సాయుధ పోరాటంలో నాయకులుగా ఉన్న అగ్రవర్ణాల వారు ఉండటంతో గిరిజన బిడ్డకు చరిత్రలో స్థానం ఇవ్వలేదు మరియు 75 సంవత్సరాలుగా రాష్ట్రాన్ని పాలిస్తున్న పాలక పార్టీలు ప్రతిపక్ష పార్టీలు సైతం గిరిజనుల పట్ల తీవ్ర వివక్షతను కొనసాగిస్తూనే ఉన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే తాను నాయక్ విగ్రహాన్ని హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై ప్రతిష్టించాలన్నారు మరియు అధికార పార్టీతో సహా ప్రతిపక్షాలు కమ్యూనిస్టు పార్టీలు ప్రజాసంఘాలు, తాను నాయక్ పోరాట చరిత్రను స్మరించుకొని వారికి నివాళులర్పించాలని లేకపోతే 50 లక్షల లంబాడి గిరిజనుల దృష్టిలో దోషులుగా నిలబడక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఈరమ్మ గోపి సింగ్ నాయక్, పోరిక అర్పిత, గిరిజన ఐక్యవేదిక సమన్వయకర్త జాటోత్ కిషన్ నాయక్, బంజారా అసోసియేషన్ అధ్యక్షులు వివిన్ నాయక్, జాటోత్ ధర్మానాయక్, లావుడియా రాజు నాయక్, జవహర్ లాల్, వంకుడోత్ వీరన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు






## రోజూ గోధుమ గడ్డి జ్యూస్‌ను తాగితే

## ఎన్ని లాభాలు కలుగుతాయో తెలుసా..?

హెల్త్ న్యూస్,20 మార్చి (క్రాంతిన్యూస్ ): ఆరోగ్యంగా ఉండాలని చెప్పి చాలా మంది రాత్రి పూట చపాతీలను తింటుంటారు. పుల్కాల రూపంలో వాటిని కాల్చి తింటారు. దీని వల్ల బరువు తగ్గడంతోపాటు ఇంకా ఎన్నో ప్రయోజనాలు కూడా కలుగుతాయి. గోధుమల్లో ఉండే ఫైబర్ జీర్ణ సమస్యలను తగ్గించడంతోపాటు షుగర్‌ను కూడా అదుపు చేస్తుంది. కనుకనే దయాబెటిస్ ఉన్నవారిని కూడా రాత్రి పూట చపాతీలను తినాలని చెబుతుంటారు. అయితే గోధుమలు మాత్రమే కాదు, వాటి గడ్డి కూడా మనకు ఎంతో ఉపయోగపడుతుంది. గోధుమలను మొలకెత్తించి అనంతరం వాటిని చిన్న కుండీలో నాటితే అవి కొద్ది రోజులకు చిన్న మొక్కలుగా మొలుస్తాయి. అలా మొలిచిన మొక్కలను కాస్త కట్ చేసి అనంతరం వాటి నుంచి జ్యూస్ తీసి తాగాలి. ఇలా గోధుమ గడ్డి జ్యూస్‌ను తాగితే అనేక లాభాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.



రక్తహీనతకు..

గోధుమ గడ్డిలో ఐరన్ అధికంగా ఉంటుంది. కనుక రక్తహీనత ఉన్నవారికి ఇది మంచి ఔషధంగా పనిచేస్తుంది. ఈ జ్యూస్‌ను సేవించడం వల్ల రక్తం తయారవుతుంది. ముఖ్యంగా మహిళల్లో వచ్చే రక్తహీనత సమస్యను తగ్గించుకోవచ్చు. గోధుమ గడ్డి జ్యూస్‌ను రోజుకు 30 ఎంఎల్ మోతాదులో సేవిస్తుంటే రక్తం తయారవుతుంది. గోధుమ గడ్డిలో విటమిన్లు ఎ, సి, ఇ సమృద్ధిగా ఉంటాయి. అలాగే ఈ గడ్డిలో ఐరన్, క్యాల్షియం, మెగ్నిషియం, అమైనో యాసిడ్లు, క్లోరోఫిల్ సమృద్ధిగా ఉంటాయి. ఇవన్నీ పోషకాహార లోపం సమస్యను తగ్గిస్తాయి. శరీరానికి శక్తిని కూడా అందిస్తాయి. కండరాలు నిర్మాణం అయ్యేలా చూస్తాయి. దీంతో ఆరోగ్యంగా ఉంటారు. రోగాలు రాకుండా రక్షించుకోవచ్చు.

శరీరం క్లీన్‌గా..

గోధుమ గడ్డి జ్యూస్ సహజసిద్ధమైన డిటాక్స్ ఏజెంట్‌గా పనిచేస్తుంది. ఈ జ్యూస్‌ను రోజూ సేవిస్తుంటే శరీరంలోని వ్యర్థాలు, టాక్సిన్లు బయటకు పోతాయి. శరీరం అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. లివర్, కిడ్నీలు క్లీన్ అవుతాయి. ఆయా అవయవాలు ఆరోగ్యంగా ఉంటాయి. గోధుమ గడ్డి జ్యూస్‌లో జీర్ణశక్తిని పెంచే ఎంజైమ్‌లు ఉంటాయి. దీని వల్ల మనం తిన్న ఆహారాల్లో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. అలాగే కడుపు ఉబ్బరం, గ్యాస్ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. గోధుమ గడ్డి జ్యూస్‌లో అధిక మొత్తంలో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. దీంతో శరీరం వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. రోగాలు రాకుండా రక్షిస్తుంది.

శక్తి స్థాయిలకు..

గోధుమ గడ్డిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. ఫలితంగా క్యాన్సర్, గుండె జబ్బులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. గోధుమ గడ్డి జ్యూస్‌ను ఉదయం సేవించడం వల్ల శరీరానికి శక్తి లభిస్తుంది. దీంతో రోజంతా చురుగ్గా ఉంటారు, ఉత్సాహంగా పనిచేస్తారు. ఎంత పని చేసినా అలసట అనేది రాదు. నీరసం, అలసట తగ్గుతాయి. శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. ఇలా గోధుమ గడ్డి జ్యూస్‌ను సేవిస్తే అనేక ప్రయోజనాలను పొందవచ్చు. అయితే ఈ జ్యూస్ కొందరికి పడదు. దీంతో అజీర్తి, విరేచనాలు వచ్చే అవకాశాలు ఉంటాయి. కనుక డాక్టర్‌ను సంప్రదించి ఈ జ్యూస్‌ను సేవించడం మంచిది. అలాగే గోధుమ గడ్డి జ్యూస్ మనకు బయట షాపుల్లోనూ లభిస్తుంది. దీని కన్నా ఇంట్లోనే ఈ మొక్కలను పెంచి ఎప్పటికప్పుడు తాజా జ్యూస్‌ను తయారు చేసి తాగితే ఇంకా మంచిది. దీంతో అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉండవచ్చు.

## ఎండల్లో మంచివని దోసకాయలు తింటున్నారా

హెల్త్ న్యూస్,20 మార్చి (క్రాంతిన్యూస్): ఎండలో బయట తిరిగి ఇంటికి రాగానే దోసకాయలపై కాస్తా ఉప్పు, కారం చల్లి తింటే నీరసం, ఆయాసం, డీహైడ్రేషన్ కూడా ఎటో ఎగిరిపోతుంది. అందుకే, చాలా మంది ఎండల్లో తినడానికి దోసకాయల్ని బెస్ట్ వెజిటేబుల్‌గా చూస్తారు. దోసకాయల్ని ఎండల్లో ఎక్కువగా తినడానికి కారణం. ఇందులోని నీటి కంటెంట్. ఇవి చాలా లైట్‌గా ఉంటాయి. తినగానే రిఫ్రెషింగ్‌గా కూడా ఉంటాయి. అందుకే, వీటిని ఎక్కువగా తింటారు.

ముఖ్యంగా సలాడ్స్, శాండ్‌విచెస్ ఇతర ఫుడ్స్‌లో దోసకాయల్ని ఎక్కువగా యాడ్ చేస్తారు. ఎందుకంటే వీటని ప్రతిసారి నేరుగా తినలేరు. కాబట్టి, సలాడ్స్, ఇతర ఫుడ్స్‌లో యాడ్ చేస్తారు. అలా అయినా వీటిని తీసుకోవచ్చని ఆలోచన. అయితే, కొన్ని ఫుడ్స్‌ని దోసకాయతో తినడం అస్సలు మంచిది కాదు. దీని వల్ల అందులోని ఫ్లేవర్స్, ఇతర గుణాలు మిస్ మ్యాచ్ అవుతాయి. దీంతో జీర్ణ సమస్యలొస్తాయి. అందుకే, కొన్నింటిని వీటితో అసలు కలిపి తినొద్దు. అవేంటంటే

ముల్లంగి

ముల్లంగిని పెరుగుతో కలిపి అసలే తినొద్దు. ఈ రెండింటి కలయిక ఆరోగ్యంపై నెగెటివ్ ఎఫెక్ట్ చూపిస్తుంది. దోసలో ఆస్కార్బేట్ ఉంటుంది. ఇది విటమిన్ సిని గ్రహించడంలో సాయపడితే.. ముల్లంగి దీనిని అడ్డుకుంటుంది. కాబట్టి, ఈ రెండింటి కలయికని అసలే తీసుకోకపోవడం మంచిది.

డెయిరీ

డెయిరీ ప్రోడక్ట్స్‌తో దోసకాయని అస్సలు తీసుకోవద్దు. ముఖ్యంగా పెరుగుతో. కానీ, చాలా మంది పెరుగులో దోసకాయని వేసి రైతాలా చేస్తారు. దోసకాయలో నీటిశాతం ఎక్కువగా ఉంటుంది. మనం పెరుగులో వేసినప్పుడు పెరుగుని వేరు చేస్తుంది. పెరుగులో ఉండే క్రీమీ టెక్చర్ తగ్గుతుంది. పైగా దోసకాయలు వేయడం వల్ల పాలపదార్థాలు విరిగిపోయే అవకాశం ఉంది. దీంతో టేస్ట్ మారుతుంది. మీకు చల్లగా క్రీమీగా తీసుకోవాలనిపిస్తే పెరుగులో దోసకాయ కాకుండా బెర్రీస్, ఓట్స్ వంటివి కాంబినేషన్ చేసి తీసుకోవచ్చు.

టమాటలతో

నిజం చెప్పాలంటే దోసకాయలు, టమాటతో సలాడ్ చేసుకుని తింటారు. ఇది టేస్టీగా కూడా ఉంటుంది. రెండింటి కలయిక చాలా టేస్టీగా ఉంటుంది. అయితే, ఎందుకు టమాటలతో కలిపి దోసకాయల్ని తీసుకోవద్దని చెబుతున్నామంటే దోసకాయలు కొద్దిగా చేదు గుణం ఉంటుంది. ఇది పండిన టమాటల్లోని తీపిని పాడుచేస్తుంది. అందుకే, వీటిని కలిపి తీసుకోకుండా టమాటల్ని మరో వెజిటేబుల్‌తో కలిపి తీసుకోవాలి. అంటే బెల్ పెప్పర్స్, రెడ్ ఆనియన్స్ వంటివాటితో తీసుకోవాలి.

మీట్

మీట్ తిన్నప్పుడు దోసకాయలు తినడం నిజానికీ



అస్సలు మంచిది కాదు. దీని వల్ల జీర్ణ సమస్యలొస్తాయి. కారణం మాంసంలో ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. దీని వల్ల ఆలస్యంగా జీర్ణమవుతుంది. ఇక దోసలోని ఎక్కువ నీటి శాతం త్వరగా జీర్ణమయ్యేలా చేస్తుంది. ఇవి రెండు మిస్‌మ్యాచ్‌లు కాబట్టి జీర్ణ వ్యవస్థ డిస్టర్బ్ అవుతుంది. దీంతో బ్లోటింగ్, అజీర్ణం వంటి సమస్యలొస్తాయి. దోసలోని అబ్జార్బిక్ యాసిడ్ విటమిన్ సి, ఇది జీర్ణ వ్యవస్థలో ప్రోటీన్స్‌ని అబ్జార్బ్ కాకుండా చేస్తుంది. సరిగా జీర్ణమవ్వడానికి దోసకాయలు సెపరేట్‌గా మీట్ సెపరేట్‌గా తీసుకోవాలి. రెండింటి మధ్య టైమ్ గ్యాప్ ఉండడం మంచిది.

సిట్రస్ ఫ్రూట్స్

సిట్రస్ ఫ్రూట్స్ అంటే నారింజ పండ్లు, నిమ్మరసం పుల్లగా, టేస్టీగా ఉంటాయి. వీటితో దోసకాయల్ని కలిపి అసలే తినొద్దు. దీని వల్ల దోస ఫ్లేవర్ డెలికేట్ చేస్తాయి. ఇందులోని అసిడిటీ గుణాలు తాజా దోస రుచిని మారుస్తాయి. ఈ రెండింటి కలయిక మరింత పుల్లగా మారుతుంది. దీంతో అసిడిటీ పెరుగుతుంది. క్రిస్పీ టెక్చర్ తగ్గుతుంది. దోసకాయ మెత్తగా మారుతుంది. అందుకే, దోసకాయని పులుపుని కలపకుండా ఉండాలి. అలాంటప్పుడు పుల్లగా తినాలనిస్తే కొన్ని కూరగాయలు, కాలే, అరుగులా వంటి వాటితో తీసుకోవాలి.

వెల్లుల్లి

వెల్లుల్లిలో ఘాటు ఫ్లేవర్ ఉంటుంది. ఇది దోసకాయ రుచిని డామినేట్ చేస్తుంది. అదే విధంగా, ఈ రెండింటి కలయిక దోసలోని క్రంచీనెస్‌ని తగ్గిస్తుంది. అదే విధంగా, దోసలోని తాజాదనాన్ని డామినేట్ చేస్తుంది. కాబట్టి, వెల్లుల్లి, దోసని కలిపి తీసుకోకపోవడమే మంచిది.


## ఎండాకాలంలో షుగర్ పేషెంట్లు ఇబ్బందులు

హెల్త్ న్యూస్,20 మార్చి (క్రాంతిన్యూస్): సమ్మర్‌లో విహార యాత్రలకు వెళ్లాలని చాలా మంది అనుకుంటారు. కానీ దయాబెటిస్ ఉన్నవారికి మాత్రం ఇది కాస్త ఇబ్బందిగా ఉంటుంది. వీరికి వేడి వాతావరణంలో ఇంకాస్త త్వరగా డీహైడ్రేషన్ బారిన పడే అవకాశం ఉంటుంది. సమయానికి తగినంత నీరు తాగకపోతే రక్తంలో గ్లూకోజు మోతాదులు పెరిగి మూత్రం మరింత ఎక్కువగానూ రావొచ్చు. ఇది మరింత నీటిశాతం తగ్గటానికీ దారి తీస్తుంది. రక్తనాళాలు, నాడులు దెబ్బతినటం వంటి సమస్యలతో చెమట గ్రంథులు సరిగా పని చేయక శరీరం అంతగా చల్లబడుతుంది. అయితే, ఈ నేపథ్యంలోనే కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే ఎండాకాలంలోనూ యాత్రలను ఆస్వాదించొచ్చని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

వీటి జోలికి పోవద్దు : మధుమేహం ఉన్నవారు దాహం వేయకపోయినా సరే నీరు ఎక్కువగా తాగాలని నిపుణులు సూచిస్తున్నారు. ఒంట్లో నీటి శాతం తగ్గకుండా ఉండటానికి చాలా ముఖ్యమని తెలిపారు. కెఫీన్‌తో కూడిన కాఫీ, కూల్ డ్రింకులు, ఎనర్జీ డ్రంక్స్, మద్యం తాగొద్దన్నారు. ఇవి శరీరంలోని నీరు బయటకు వెళ్లేలా చేస్తాయని, దీంతో గ్లూకోజు మోతాదులు పెరుగుతాయని అంటున్నారు.

నీడ పట్టున్నే ఉండేలా జాగ్రత్త : ముఖ్యంగా ఎండవేడికి గ్లూకోజు మోతాదులు పెరుగుతూ, తగ్గుతూ వస్తుంటాయి. అలాగే అధిక ఉష్ణోగ్రతలు బాడీలో ఇన్సులిన్‌ను వాడుకునే తీరును మార్చేస్తాయి. మిగతా రోజుల్లో కన్నా ఎండకాలంలో తరచూ దయాబెటిస్‌ను పరీక్షించుకోవాలి. ఇన్సులిన్ వాడుతున్నా వారు అవసరాన్ని బట్టి మోతాదులను నిర్ణయించుకోవాలి. దయాబెటిస్ గలవారు ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల మధ్యలో వీలైనంత వరకూ నీడ పట్టున్నే ఉండేలా జాగ్రత్త తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఏసీ అందుబాటులో ఉంటే మరి మంచిది అని సూచిస్తున్నారు.

గ్లూకోజ్ అదుపులో : వదులైన, లేత రంగు దుస్తులు ధరించాలి. నూలు దుస్తులైతే మేలని, ఇవి శరీరానికి బాగా గాలి తగిలేలా చూస్తాయని అంటున్నారు. సౌకర్యవంతమైన, సరైన సైజు షూ, సాక్స్ ధరించాలని, ఇవి పాదాలు దెబ్బతినకుండా కాపాడతాయని చెబుతున్నారు. ఎండ తక్కువగా ఉండే వేళల్లోనే వ్యాయామాలు చేయాలి. లేదా నీడలోనైనా చేయొచ్చు. గ్లూకోజు టాబెట్లు, ఫ్రూట్ జ్యూస్ వంటివి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలి. ఎప్పుడైనా ఉన్నట్టుండి గ్లూకోజు పడిపోతే వీటిని తీసుకుంటే వెంటనే మోతాదులు పెరుగుతాయి. ఇన్సులిన్‌ను చల్లటి, ప్రత్యేకమైన పెట్టెలోనే భద్రపరచుకోవాలని, లేకపోతే వేడికి ఇన్సులిన్ చెడిపోయే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. యాత్రలకు వెళ్లే ముందే డాక్టర్‌ను సంప్రదించి మందులను మార్చుకోవాల్సిన అవసరముందేమో తెలుసుకోవాలని సలహా ఇస్తున్నారు.






నీరు మాత్రమే కాదు : ప్రతి ఒక్కరు సగటున రోజుకు 2 లీటర్ల నీరు తాగాలి. దయాబెటిస్ రోగులకు ఇది మరింత ముఖ్యం. నీరు ఒక్కటే కాకుండా ఇతరత్రా ద్రవాలూ తీసుకోవచ్చు. పలుచటి మజ్జిగ తీసుకోవచ్చు. నిమ్మ లేదా టమాటా రసాన్ని చక్కర లేకుండా తాగొచ్చు. తులసి/జీరా/పుదీనా నీళ్లు తాగొచ్చు. పీచు దండిగా ఉండే క్యాబేజీ, ఆకుకూరలు వంటివి ఎక్కువగా తీసుకోవటం మంచిది. దయాబెటిస్ నియంత్రణలో ఉన్నప్పుడు ఓ పుచ్చకాయ ముక్క కూడా తినొచ్చు. కేలరీలు తక్కువగా ఉండే కీర దోసను సలాడ్, రైతా, చక్కెర లేని లస్సీలో అయినా కలపితినవచ్చు. రోజూ గుమ్మడి, పొట్లకాయ, సొరకాయ, కాకర కూడా సేవించవచ్చు.

చిరుతిళ్లు వెంట : అయితే, ట్రావెల్ చేస్తున్నప్పుడు అన్ని సార్లూ పోషక నిపుణులు సూచించిన ఆహారం అందుబాటులో ఉండకపోవచ్చు. కాబట్టి పొట్టు తీయని గోధుమ బ్రెడ్డు, అటుకులు, పలు ధాన్యాల బ్రెడ్డు, వంటివి వెంట తీసుకెళ్లటం మంచిదని సూచిస్తున్నారు. ఆహారంలో భాగంగా వేపుళ్లను పరిమితం చేసుకోవాలి. చువ్వల మీద కాల్చిన ఆహార పదార్థాలు తినకపోవటమే మంచిది. ఇవి రుచిగానే ఉన్నా, బాగా మాడినవి క్యాన్సర్ కారకంగా పరిణమించొచ్చని హెచ్చరిస్తున్నారు. మైదా, పాలిష్ పట్టిన బియ్యం కన్నా పొట్టుతో కూడిన గోధుమ పిండి, దంపుడు బియ్యం ఉపయోగించటం శ్రేయస్కరం. తక్కువ కేలరీలతో కూడిన రకరకాల ఆకుకూరలు, కూరగాయలలతో పళ్లాన్ని ఇంద్రధనుసు రంగులో ఉండేలా చూసుకోవాలి.

## మళ్లీ మైదానంలోకి బంగ్లా మాజీ కెప్టెన్..
## షకీబ్ అల్ హసన్‌కు క్లీన్‌చిట్..!

స్పోర్ట్స్ న్యూస్,20 మార్చి (క్రాంతిన్యూస్ ): బంగ్లాదేశ్ మాజీ కెప్టెన్ షకీబ్ హసన్ మళ్లీ మైదానంలో అడుగుపెట్టనున్నాడు. షకీబ్ బౌలింగ్ యాక్షన్ విషయంలో క్లీన్‌చిట్ లభించడంతో పాటు ప్రపంచవ్యాప్తంగా వన్డే మ్యాచ్‌లు, లీగ్‌ల మ్యాచులు ఆడే అవకాశం దక్కింది. బంగ్లా ఆటగాడు టెస్టు, టీ20 ఫార్మాట్లకు రిటైర్మెంట్ ప్రకటించాడు. ఈ సందర్భంగా షకీబ్ అల్ హసన్ మాట్లాడుతూ తాను మళ్లీ బౌలింగ్ చేయగలనని పేర్కొన్నాడు. అయితే, రెండుసార్లు బౌలింగ్ యాక్షన్ రివ్యూలో పాల్గొననగా.. నిబంధనలకు విరుద్ధంగా గుర్తించారు. మూడోసారి రివ్యూకు వెళ్లగా యాక్షన్‌లో ఎలాంటి లోపం లేదని గుర్తించారు. అయితే, బౌలింగ్ యాక్షన్‌పై మూడోసారి ఎక్కడ రివ్యూకు వెళ్లాడో షకీబ్ వెల్లడించలేదు. చివరిసారిగా గతేడాది కాన్పూర్‌లో భారత్‌తో జరిగిన రెండో టెస్టు మ్యాచ్ ఆడాడు. 37 ఏళ్ల ఆల్‌రౌండర్ గతేడాది సెప్టెంబర్‌లో కౌంటీ చాంపియన్‌షిప్‌లో సర్రే జట్టు తరపున మ్యాచ్ ఆడాడు. ఈ సమయంలో ఆన్ ఫీల్డ్ అంపైర్ బౌలింగ్ యాక్షన్ నిబంధనలకు విరుద్ధంగా ఉందని గుర్తించారు.



అదే నెలలో లౌబరో విశ్వవిద్యాలయంలో నిర్వహించిన పరీక్షల్లో షకీబ్ బౌలింగ్ నిబంధనలకు విరుద్ధంగా ఉందని గుర్తించారు. జనవరిలో మళ్లీ చెన్నైలో పరీక్ష జరగ్గా.. విరుద్ధంగా ఉన్నట్లు గుర్తించలేదు. ఐసీసీ విధించిన బ్యాన్ కారణంగా ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీకి దూరమయ్యాడు. ప్రస్తుతం శ్రీలంకతో జరిగే వన్డే సిరీస్‌కు ఆడే అవకాశం ఉన్నది. ఐపీఎల్, పీఎస్ఎల్‌లో ఆడడం లేదు. గత సీజన్ వరకు ఐపీఎల్‌లో ఆడిన బంగ్లా మాజీ కెప్టెన్ వేలంలో కొనుగోలు చేసేందుకు ఫ్రాంఛైజీలు ముందుకు రాలేదు. షకీబ్‌పై నిషేధం ఉన్నా.. బ్యాట్స్‌మెన్‌గా మాత్రం ఆడేందుకు అవకాశం ఉంది. షకీబ్ ప్రస్తుతం గతేడాది టీ20 ఇంటర్నేషనల్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిన తర్వాత కెరీర్ గందరగోళంలో పడింది. షకీబ్ 71 టెస్టుల్లో 4609 పరుగులు చేసి.. 246 వికెట్లు పడగొట్టాడు. 247 వన్డేలు ఆడి.. 7,570 పరుగులు చేసి.. 317 వికెట్లు ఖాతాలో వేసుకున్నాడు. 129 టీ20ల్లో 2551 పరుగులు, 149 వికెట్లు తీశాడు.

## లవ్లీనా సహా అసోం బాక్సర్లను ఆడన్విట్లేదు: బీఎఫ్ఐ అధ్యక్షుడు



స్పోర్ట్స్ న్యూస్,20 మార్చి (క్రాంతిన్యూస్ ): భారత బాక్సింగ్ సమాఖ్య (బీఎఫ్ఐ) ఎన్నికల దగ్గరపడుతున్న నేపథ్యంలో ప్రత్యర్థుల మధ్య విమర్శలు కూడా పెరుగుతున్నాయి. తాజాగా బీఎఫ్ఐ అధ్యక్షుడు అజయ్ సింగ్... సస్పెన్షన్‌కు గురైన మాజీ కార్యదర్శి హేమంత కలితాపై కొత్త ఆరోపణలు చేశారు.

అసోంకు చెందిన హేమంత తమ రాష్ట్రానికి చెందిన అగ్రశ్రేణి బాక్సర్లను జాతీయ మహిళా చాంపియన్‌షిప్‌లో ఆడకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు.

టోక్యో ఒలింపిక్స్‌లో కాంస్య పతక విజేత అయిన లవ్లీనా బొర్గొహైన్‌తో పాటు ఇతర బాక్సర్లను ఈ ప్రతిష్టాత్మక టోర్నీ నుంచి తప్పుకోవాలని ఆయన ఆదేశించారంటూ అజయ్ సింగ్ వ్యాఖ్యానించారు.

దాదాపు రెండేళ్ల తర్వాత నిర్వహిస్తున్న జాతీయ మహిళా బాక్సింగ్ చాంపియన్‌షిప్ గురువారం ప్రారంభం కానుంది. 'ఇందులో ఆడేందుకు లవ్లీనా సిద్ధమైంది. అయితే వారు పాల్గొనకుండా చూడాలని హేమంత అధికారులకు ఫోన్‌లు చేశారు.

ఎన్నో ట్రైన్, ఫ్లయిట్ టికెట్లు రద్దు చేశారు. సహజంగానే తమ రాష్ట్రానికి సంబంధించిన అంశం కాబట్టి ఇలాంటి స్థితిలో లవ్లీనాలాంటి బాక్సర్లు పునరాలోచనలో పడ్డారు' అని ఆయన వెల్లడించారు. దీనిని హేమంత కలితా కొట్టిపారేశారు.

తాను ఏ ప్లేయర్‌ను ఆపలేదని, దానికి తనకు సంబంధం లేదన్న హేమంత...టోర్నీ కోసం ప్రకటించిన తేదీల పట్ల అసంతృప్తితో వివిధ రాష్ట్ర సంఘాలు తప్పుకున్నాయనే విషయాన్ని గుర్తు చేశారు.

ఎన్నికల ఫలితాలు ప్రకటించవద్దు: కోర్టు ఆదేశాలు

భారత బాక్సింగ్ సమాఖ్య (బీఎఫ్ఐ) ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ఢిల్లీ హైకోర్టు కొత్త ఆదేశాలు ఇచ్చింది. వివిధ రాష్ట్ర సంఘాల నుంచి ఎన్నికైన వారికి మాత్రమే ప్రతినిధులుగా ఈ ఎన్నికల్లో ఓటు వేసేందుకు అర్హత ఉందంటూ బీఎఫ్ఐ జారీ చేసిన ఉత్తర్వులపై స్టే విధించింది. అయితే ఎన్నికలను నిర్వహించుకోవచ్చని, ఫలితాలను మాత్రం ప్రకటించరాదని ఆదేశించింది.

ఫలితాల ప్రకటన తమ తుది ఉత్తర్వులకు లోబడి ఉంటుందని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ నెల 28 బీఎఫ్ఐ ఎన్నికలు జరగనున్నాయి. దీనికి సంబంధించి ఈ నెల 7న జారీ చేసిన నియమావళిలో తాజా నిబంధనలు ఉన్నాయి.

అయితే దీనిని సవాల్ చేస్తూ కొందరు కోర్టుకెక్కారు. బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్‌ను తమ ప్రతినిధిగా ఓటు వేసేందుకు హిమాచల్‌ప్రదేశ్ బాక్సింగ్ సంఘం ప్రతిపాదించగా... ఆయన ఎంపికైన వ్యక్తి కాదంటూ రిటర్నింగ్ అధికారి ఓటర్ల జాబితా నుంచి పేరును తొలగించారు. తాజా అంశంపై నాలుగు వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలంటూ బీఎఫ్ఐని కోర్టు ఆదేశించింది.

## ఈసారి విజేతగా ఆ జట్టే..
## సన్‌రైజర్స్ ప్లే ఆఫ్స్ చేరడం కష్టమే:

స్పోర్ట్స్ న్యూస్,20 మార్చి (క్రాంతిన్యూస్): అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న మెగా క్రికెట్ టోర్నీ ఇండియన్ ప్రీమియర్ లీగ్ వినోదం పంచేందుకు సిద్ధమైంది. రెండు నెలలకు పైగా నిర్విరామంగా క్రికెట్ ప్రేమికులకు పొట్టి క్రికెట్ మజా అందించనుంది. ఐపీఎల్-2025 మార్చి 22న మొదలై.. మే 25న ఫైనల్‌తో ముగియనుంది.

గతేడాది.. కోల్‌కతా నైట్ రైడర్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ , రాజస్తాన్ రాయల్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు, చెన్నై సూపర్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్, గుజరాత్ టైటాన్స్, పంజాబ్ కింగ్స్, ముంబై ఇండియన్స్ పాయింట్ల పట్టికలో వరుసగా ఒకటి నుంచి పది స్థానాల్లో నిలిచిన విషయం తెలిసిందే.

పది జట్లలో భారీ మార్పులు

వీటిలో కోల్‌కతా- హైదరాబాద్ ఫైనల్లో తలపడగా.. రైజర్స్‌పై నైట్ రైడర్స్ విజయం సాధించి చాంపియన్‌గా నిలిచింది. ఇక ఏడాది ఈ పది జట్లలో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. మెగా వేలం-2025 నేపథ్యంలో ఐదు జట్ల కెప్టెన్లు మారారు.

లక్నోకు రిషభ్ పంత్, పంజాబ్‌కు శ్రేయస్ అయ్యర్, ఢిల్లీకి అక్షర్ పటేల్, బెంగళూరుకు రజత్ పాటిదార్, కోల్‌కతాకు అజింక్య రహానే సారథులుగా నియమితులయ్యారు.

అత్యధికంగా పదికి 9 పాయింట్లు

ఈ పరిణామాల నేపథ్యంలో ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైకేల్ వాన్ ఐపీఎల్-2025లో పది జట్లకు తనదైన శైలిలో రేటింగ్ ఇచ్చాడు. అదే విధంగా.. ప్లే ఆఫ్స్ చేరే జట్లు, విజేతపై తన అంచనా తెలియజేశాడు. గుజరాత్ టైటాన్స్ జట్టుకు అత్యధికంగా పదికి 9 పాయింట్లు ఇచ్చిన మైకేల్ వాన్.. అతి తక్కువగా ఢిల్లీ క్యాపిటల్స్‌కు 5 పాయింట్లు వేశాడు.

అయితే, గతేడాది పేలవ ప్రదర్శన కనబరిచిన పంజాబ్ కింగ్స్, లక్నో సూపర్ జెయింట్స్‌కు ఏడేసి పాయింట్లు ఇవ్వడం విశేషం. ఇక 2024లో పద్నాలుగింట కేవలం నాలుగే గెలిచి అట్టడుగున నిలిచిన ముంబై ఇండియన్స్‌కు ఏకంగా 7.5 రేటింగ్ ఇవ్వడం గమనార్హం. అన్ని జట్ల కంటే ఈసారి గుజరాత్ టైటాన్స్ గొప్పగా ఉందన్న



మైకేల్ వాన్.. ఆ జట్టును తొమ్మిది పాయింట్లతో టాప్‌లో నిలిపాడు.ఇక గతేడాది ఫైనలిస్టు అయిన సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు 6.5 పాయింట్లే ఇచ్చిన వాన్.. ఈసారి ఆ జట్టు ప్లే ఆఫ్స్ చేరే అవకాశాలు చాలా తక్కువని అభిప్రాయపడ్డాడు. నాలుగో స్థానం కోసం ఎస్ఆర్‌హెచ్.. పంజాబ్, లక్నోలతో పోటీ పడుతుందని అంచనా వేశాడు. ఈసారి ముంబై ఇండియన్స్ చాంపియన్‌గా నిలవడం ఖాయమని వాన్ జోస్యం చెప్పాడు. ఈ మేరకు క్రిక్‌బజ్‌తో తన అభిప్రాయాలు పంచుకున్నాడు.

ఐపీఎల్-2025 జట్లకు మైకేల్ వాన్ ఇచ్చిన రేటింగ్(పది పాయింట్లకు)

- గుజరాత్ టైటాన్స్- 9
- కోల్‌కతా నైట్ రైడర్స్- 8
- లక్నో సూపర్ జెయింట్స్- 7
- పంజాబ్ కింగ్స్- 7
- సన్‌రైజర్స్ హైదరాబాద్- 6.5
- రాయల్ చాలెంజర్స్ బెంగళూరు- 6.5
- రాజస్తాన్ రాయల్స్- 6.5
- చెన్నై సూపర్ కింగ్స్- 6
- ఢిల్లీ క్యాపిటల్స్- 5.


మైకేల్ వాన్ ఎంచుకున్న టాప్-4 జట్లు(ప్లే ఆఫ్స్) :గుజరాత్, కోల్‌కతా, ముంబై ఇండియన్స్ టాప్-3లో ఉండగా.. నాలుగో స్థానం కోసం లక్నో, పంజాబ్, సన్‌రైజర్స్ పోటీ.

విజేతపై మైకేల్ వాన్ అంచనా

ఈసారి ముంబై ఇండియన్స్ ట్రోఫీ గెలిచే అవకాశం.

## చాంపియన్స్ ట్రోఫీ గెలిచిన రోహిత్ సేనకు భారీ నజరానా

స్పోర్ట్స్ న్యూస్,20 మార్చి (క్రాంతిన్యూస్): ఇటీవల జరిగిన చాంపియన్స్ ట్రోఫీని భారత్ జట్టు గెలిచిన విషయం తెలిసిందే. ఫైనల్లో న్యూజిలాండ్‌ను ఓడించిన రోహిత్ సేనకు.. బీసీసీఐ భారీ నగదు నజరానా ప్రకటించింది. చాంపియన్స్ ట్రోఫీలో ఆడిన భారత క్రికెటర్లకు 58 కోట్ల క్యాష్ ప్రైజ్‌ను బీసీసీఐ ఇవాళ ప్రకటించింది. క్యాష్ ప్రైజ్ అందుకునేవారిలో క్రికెటర్లతో పాటు కోచింగ్, సపోర్ట్ స్టాఫ్, సెలెక్షన్ కమిటీ సభ్యులు ఉంటారు.



రోహిత్ శర్మ నేతృత్వంలో ఇండియన్ జట్టు.. పాక్ ఆతిథ్యం ఇచ్చిన చాంపియన్స్ ట్రోఫీలో డామినేట్ చేసినట్లు బీసీసీఐ తన ప్రకటనలో తెలిపింది. ఫైనల్లో ప్రవేశించేందుకు టీమిండియా వరుసగా నాలుగు విజయాలను నమోదు చేసింది. బంగ్లాదేశ్‌పై తొలి గ్రూపు మ్యాచ్‌లో ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఆ తర్వాత పాకిస్థాన్‌పై ఆరు వికెట్ల తేడాతో విక్టరీ కొట్టింది. గ్రూపు చివరి మ్యాచ్‌లో న్యూజిలాండ్‌పై 44 రన్స్ తేడాతో గెలిచింది. ఆ తర్వాత సెమీస్‌లో ఆస్ట్రేలియాపై నాలుగు వికెట్ల తేడాతో నెగ్గింది.

ఐసీసీ టైటిళ్లను వరుసగా గెలవడం ప్రత్యేకమైందని, అంతర్జాతీయ స్థాయిలో టీమిండియా అంకితభావానికి, ఉత్తమ ఆటతీరుకు క్యాష్ రివార్డు సంకేతమని బీసీసీఐ ప్రెసిడెంట్ రోజర్ బిన్నీ తెలిపారు. ప్రతి ఒక్కరి కష్టానికి నగదు నజరానా గుర్తింపు వంటిదన్నారు. 2025లో ఇది రెండో ఐసీసీ ట్రోఫీ అన్నారు. అండర్19 వుమెన్స్ వరల్డ్‌కప్ గెలిచినట్లు చెప్పారు.


KR TV క్రాంతి
శుక్రవారం 21 మార్చి 2025
సినిమా న్యూస్
epaper.krtvnews.com

## సిద్ధు-వైష్ణవి 'జాక్'.. యూత్‌ఫుల్ 'కిస్' సాంగ్ రిలీజ్..



సిద్ధు జొన్నలగడ్డ – వైష్ణవి చైతన్య జంటగా నటిస్తున్న చిత్రం 'జాక్' బొమ్మరిల్లు భాస్కర్ తెరకెక్కిస్తున్నారు. ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో చిత్రబృందం తాజాగా 'కిస్' సాంగ్‌ను విడుదల చేసింది. భాస్కర్ కంపోజ్ చేసిన ఈ పాట యూత్‌ను ఆకట్టుకునేలా ఉంది.

## తల్లిగా ఆ సవాల్‌ను ఎలా ఎదుర్కోవాలని ఆలోచిస్తున్నా



బాలీవుడ్ నటి దీపికా పదుకొణె గతేడాది ఆడబిడ్డకు జన్మనిచ్చిన విషయం తెలిసిందే. తన బిడ్డతో కొంతకాలంగా సరదాగా గడిపిన దీపికా తిరిగి షూటింగ్‌లలో పాల్గొనేందుకు సన్నద్ధమవుతున్నారు. ఈనేపథ్యంలో తల్లిగా తన కుమార్తెతో సమయం గడపడం, చిత్రీకరణలో పాల్గొనడం గురించి తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు.

"ఒక తల్లిగా చిత్రీకరణలో పాల్గొనడం అనేది ఎప్పుడూ సవాలే. ప్రస్తుతం నేను నా జీవితంలో మాతృత్వపు మాధుర్యాన్ని ఆస్వాదిస్తున్నాను. ఇకపై షూటింగ్‌లలో పాల్గొనేందుకు సిద్ధమవ్వాలి. నా కుమార్తెకు తల్లిగా నా బాధ్యతలను నిర్వర్తిస్తూనే చిత్రీకరణల్లో పాల్గొనాలి. ఈ విషయంలో సలహాలు ఇచ్చేందుకు ఎంతోమంది మహిళలు ఉన్నారని నాకు తెలుసు. కానీ, ఇది నాకు అతిపెద్ద సవాలుగా కనిపిస్తోంది. దీన్ని ఎలా ఎదుర్కోవాలో ఆలోచిస్తున్నాను. కచ్చితంగా దీన్ని ఎదుర్కొంటాననే నమ్మకం నాకు ఉంది. మాతృత్వం అనేది గొప్ప అనుభూతి. ఇది నేను ఎంచుకొనే సినిమాలపై ప్రభావం చూపుతుందని నాకు తెలుసు. నేను తల్లి కాకముందు కూడా సినిమాల ఎంపికలో జాగ్రత్తలు తీసుకున్నాను. ఇకపై కూడా అలానే తీసుకుంటాను" అని దీపికా చెప్పారు.

దీపికా చివరిసారిగా 'సింగం అగైన్' లో శక్తిమంతమైన పాత్రలో కనిపించారు. రోహిత్ శెట్టి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో అజయ్ దేవ్‌గన్, కరీనాకపూర్‌ఖాన్, రణ్‌వీర్‌సింగ్, అక్షయ్‌కుమార్‌లు కీలకపాత్రలు పోషించారు. దీనితో పాటు గతేడాది 'కల్కి 2898 ఏడీ'లో సుమతి పాత్రలో కనిపించి సందడి చేశారు. ప్రస్తుతం దీని సీక్వెల్ పనులు జరుగుతున్నాయి.



## బ్లాక్ బస్టర్‌కి కేరాఫ్ అడ్రస్‌గా మారిన నాని..

టాలీవుడ్ హీరో నాని ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీకి వచ్చాడు.కష్టాన్ని నమ్ముకొని టాప్ హీరోగా ఎదిగాడు. అసిస్టెంట్ డైరెక్టర్‌తో అతని కెరీర్ మొదలు కాగా ఇప్పుడు టాప్ హీరోలలో ఒకరిగా, సక్సెస్ ఫుల్ నిర్మాతగా కూడా మంచి పేరు తెచ్చుకున్నాడు నాని. సహజ నటనతో నేచురల్ స్టార్ అనే బిరుదుని కూడా దక్కించుకున్నాడు. ఇక నిర్మాతగా మంచి కంటెంట్ ఉన్న సినిమాలు చేస్తూ అలరిస్తున్నాడు. నాని సినిమాలు సూపర్ హిట్ కాకపోయిన ఫ్లాప్ అయితే కావు. కనీసం ఎబోవ్ యావరేజ్ అయిన నడుస్తుంది. గత కొన్నేళ్లుగా నాని సినీ రంగంలో చేసిన ప్రయోగాలు, తీసుకున్న నిర్ణయాలు పరిశీలిస్తే అతని టాలెంట్ ఏ పాటిదో అర్థమవుతుంది.

ఓ స్టార్ హీరోగా భారీ మార్కెట్ కలిగి ఉండే నాని, మాస్ యాక్షన్ సినిమాలకు పరిమితం కాకుండా, విభిన్నమైన కథలను ఎంచుకుంటూ ముందుకు వెళుతున్నాడు. 'దసరా' లాంటి గ్రామీణ యాక్షన్ డ్రామా తీసిన నాని , వెంటనే 'హాయ్ నాన్న' లాంటి హృదయాన్ని తాకే కుటుంబ కథా చిత్రం చేశాడు. నిర్మాతగా ఇండస్ట్రీకి కొత్త వారిని పరిచయం చేస్తూ మంచి సక్సెస్‌లు అందుకుంటున్నాడు. 'అ!'తో ప్రశాంత్ వర్మను, 'జెర్సీ'తో గౌతమ్ తిన్ననూరిని, 'శ్యామ్ సింగరాయ్'తో రాహుల్ సాంకృత్యాయన్‌ను, 'దసరా'తో శ్రీకాంత్ ఒదేలాను, 'హాయ్ నాన్న'తో శౌర్యువ్ వంటి దర్శకులని ఇండస్ట్రీకి పరిచయం చేసిన ఘనత నానిదే.

తాజాగా కోర్ట్ అనే సినిమాతో రామ్ జగదీష్ అనే డైరెక్టర్‌ని పరిచయం చేశాడు నాని.అతనిపై నాని పెట్టుకున్న అంచనాలు వమ్ము కాలేదు. సినిమా సూపర్ హిట్ అయింది. గతంలో ఎన్నో కోర్ట్ డ్రామాలు వచ్చాయి కాని నాని నిర్మించిన కోర్ట్ మాత్రం ఎమోషనల్‌గా ప్రేక్షకులని ఎంతగానో కదిలించింది. నాని ప్రత్యేకత ఏమిటంటే, కేవలం తన మార్కెట్‌ను మెయింటైన్ పెంచుకోవడం కాకుండా ఇండస్ట్రీకి కొత్త దర్శకులని పరిచయం చేస్తున్నాడు. 'నాని నమ్మితే ఓ సినిమా హిట్ అవ్వగలదు' , 'నాని వెంట ఉంటే చిన్న సినిమా కూడా బ్లాక్‌బస్టర్' అనే నమ్మకం సినీ ప్రేక్షకులకి వచ్చేసింది. ఇక నాని రానున్న రోజుల్లో ఇంకెంత మంది కొత్త దర్శకులని ఇండస్ట్రీకి పరిచయం చేస్తాడో, ఎలాంటి భిన్నమైన కథలని ప్రేక్షకుల ముందుకు తెస్తాడో చూడాలి.

## నితిన్ రాబిన్‌హుడ్.. ఈవెంట్‌కు ముఖ్య అతిథిగా స్టార్ క్రికెటర్!

నితిన్, శ్రీలీల జంటగా నటించిన తాజా చిత్రం రాబిన్‌హుడ్. వెంకీ కుడుముల డైరెక్షన్‌లో తెరకెక్కించిన ఈ సినిమా ఉగాది కానుకగా థియేటర్లలో సందడి చేయనుంది. భీష్మ తర్వాత వీరిద్దరి కాంబోలో వస్తోన్న చిత్రం కావడంతో అభిమానుల్లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. రిలీజ్ తేదీ దగ్గర పడుతుండగా.. మూవీ టీమ్ ప్రమోషన్స్ జోరుతో దూసుకెళ్తోంది. కాలేజీల్లో వరుస ఈవెంట్లతో నితిన్ టీమ్ సందడి చేస్తోంది.



తాజాగా రాబిన్‌హుడ్‌కు సంబంధించిన ఓ వార్త నెట్టింట తెగ వైరలవుతోంది. ఈ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు డేవిడ్ వార్నర్ హాజరు కానున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఈ ఈవెంట్‌కు అనుమతుల కోసం చిత్రబృందం ఇప్పటికే ప్రయత్నాలు ప్రారంభించినట్లు తెలుస్తోంది. భారీగా అభిమానులు వచ్చే అవకాశం ఉండడంతో ముందస్తుగా జాగ్రత్తలు తీసుకునే పనిలో రాబిన్‌హుడ్ టీమ్ నిమగ్నమైనట్లు తెలుస్తోంది. ఏదేమైనా తెలుగు సినిమా ఈవెంట్‌కు డేవిడ్ వార్నర్ హాజరైతే మాత్రం ఓ రేంజ్‌లో ఉంటుందని టాలీవుడ్ ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కాగా.. రాబిన్ హుడ్ మూవీ మార్చి 28న థియేటర్లలో సందడి చేయనుంది.

## జాన్వీ కపూర్‌కి స్పెషల్ గిఫ్ట్ ఇచ్చిన ఉపాసన

ప్రముఖ నటుడు రామ్ చరణ్ భార్య ఉపాసన కొణిదెల, బాలీవుడ్ నటి జాన్వీ కపూర్‌కు ఓ ప్రత్యేక బహుమతిని అందజేసింది. రామ్ చరణ్ తల్లి సురేఖ కొణిదెల ఫుడ్ బిజినెస్‌లోకి ఎంటర్ అయిన విషయం తెలిసిందే. గతేడాది 'అత్తమ్మాస్ కిచెన్' పేరుతో ఆన్‌లైన్ ఫుడ్ బిజినెస్‌లోకి సురేఖ ఎంట్రీ ఇచ్చింది. సురేఖకు తెలిసిన సంప్రదాయ వంటకాలతో పాటు పచ్చళ్లను 'అత్తమ్మాస్ కిచెన్' అందిస్తుంది. అయితే 'అత్తమ్మాస్ కిచెన్'కు చెందిన గిఫ్ట్ హ్యాంపర్‌ను జాన్వీకి అందించింది ఉపాసన. ఈ సందర్భంగా ఇద్దరు కలిసి దిగిన ఫొటోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. మరోవైపు ఈ సంఘటన జూబ్లీ హిల్స్‌లోని రామ్ చరణ్ నివాసంలో జరిగింది.



జాన్వీ కపూర్ ప్రస్తుతం రామ్ చరణ్‌తో కలిసి 'RC16' అనే ప్రాజెక్ట్ చేస్తున్న విషయం తెలిసిందే. ఎన్టీఆర్‌తో 'దేవర'తో సూపర్ హిట్ అందుకున్న ఈ భామ ప్రస్తుతం రామ్ చరణ్ సినిమాతో బిజీగా గడుపుతుంది. ఈ సినిమాకు బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్నారు. అయితే ఈ సినిమా షూటింగ్ విరామం దొరికిన సమయంలో జాన్వీ, రామ్ చరణ్ ఇంటికి వెళ్లగా, అక్కడ ఉపాసనతో కలిసి కొంత సమయం గడిపింది. ఈ క్రమంలోనే జాన్వీకి ఉపాసన 'అత్తమ్మాస్ కిచెన్' గిఫ్ట్ హ్యాంపర్‌ను ఇచ్చినట్లు తెలుస్తుంది.

Printed, Published and owned by ---------------------, Printed at ---------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com